స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 97 :: హైదరాబాద్, శనివారం 15 - 4 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ ఉపనాయకుని ఎన్నిక - మే 5 న

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుని ఎన్నిక మే 5 న జరుగుతుంది. పార్టీ నిబంధనావళి ప్రకారం నాయకుని ఎన్నిక ఐదేళ్ళ కొక్కసారే జరుగుతుంది, ఉపనాయకుడు, 8 కార్యదర్శులు, 24 సభ్యులు (13 లోకసభనుండి 8 రాజ్యసభనుండి) ప్రతి ఏటా ఎన్నికౌతారు. కిశోర్ చంద్ ఉపనాయకుడుగా ఉన్నారు. ఇప్పుడాస్థానానికి మే 1 న నామినేషన్లు చేరితే ఉపసంహరణలకు మే 8 వరకూ గడువు ఉంటుంది. 5 న ఎన్నిక జరుగుతుంది.

గగారిన్‌కు మాస్కో అపూర్వస్వాగతం

మాస్కో, ఏప్రిల్ 14: వ్యోమ వీరుడు యూరీ గగారిన్‌కు లెనిన్ బహుమతి, ఒక సర్టిఫికేటు, సోవియట్ వీరుడన్న బిరుదు నేడు ప్రసాదించబడ్డాయి. నేడాతడు మాస్కో చేరగానే అపూర్వ స్వాగతం యివ్వబడి క్రెమ్లిన్ ఎదురేగి కౌగలించుకున్నాడు. సర్వ లాంఛనాలతో ఊరేగింపు జరిగి రెడ్ స్క్వేర్‌లో అతడు మాస్కో ప్రజలను కలుసుకున్నాడు. అతనికి స్వాగత మివ్వడానికి మాస్కో వీధులన్నీ క్రిక్కిరిసిపోయాయి. గగారిన్ రోదసినుండి పంపిన మొదటి సందేశపు శబ్దము, మాస్కో స్వాగతము 15 వ తేదీ రాత్రి 8-30 లకు 250.4 మీటర్లమీద అలిండియా రేడియో ఢిల్లీనుండి న్యూస్‌రీల్‌లో ప్రసారమౌతాయి.

గ్రామాల అభివృద్ధి పథకాలు, పరిపాలనలో కలెక్టర్లబాధ్యతలు

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల ఉద్బోధ

వివిధ సమస్యలపై ప్రభుత్వం గైకొంటున్న చర్యలు, పద్ధతుల వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 14

హైదరాబాదు కౌల్దారీ మరియు వ్యవసాయ భూములచట్టం (1960) చెల్లదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుయిచ్చిన తీర్పువల్ల ప్రజలకు కలుగు యిబ్బందులను తొలగించుటకు ప్రభుత్వంచర్యలు తీసుకొనుచున్నదని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి రంగారెడ్డి నేడిచట తెలిపారు.

ప్రజల యిబ్బందులను గమనించుటకు జిల్లా స్థాయిలో ఒక శాఖను నెలకొల్పుట చాలా అవసరముగా కనపడుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ల మూడురోజుల సదస్సువ కథ్యతత వహిస్తూ తీర్పువల్ల ప్రజలకు భయహేతువులైన యిబ్బందులను తొలగించుటలో కలెక్టర్లు నిర్లక్ష్యముచేయక పరిస్థితుల వారధిలోవాలని శ్రీ రంగారెడ్డి కోరారు.

పథమ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభించారు.

శ్రీ రంగారెడ్డి ప్రసంగం

గ్రామోద్యోగుల వార సత్వపు హక్కు శాశ్వతాంగ నిరుద్ధమని సుప్రీంకోర్టు యిచ్చిన తీర్మానమును గూడ ఉప ముఖ్యమంత్రి ప్రస్తావించారు. "జిల్లా పరిపాలనలో గ్రామోద్యోగులు సమర్థవంతంగా పనిచేయుట మిక్కిలి అవసరం. కనుకనే వ్రమ్రతమున్న గ్రామోద్యోగముల భాగీలను ముందుత్వన్నుమగు భాగీలను శాశ్వతాలికముగా ఎంపిక పద్ధతిలో భర్తీ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది గ్రామ పరిపాలన వ్రక్రమంగా కొనసాగుటకు కలెక్టర్లు తగుచర్యలు తీసుకోవాలి" అని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళిక విషయంప్రస్తావించి అది విజయవంతంగా అమలు జరుపుటకు వివిధ రకాలకు చెందిన పాలనాధికారుల బాధ్యత చాలా యుందని, వివిధ రీతుల పనిచేయుటకు రెవెన్యూ అధికారులకు మిక్కిలి అవకాశముందని, తృతీయ ప్రణాళికకై కావలసిన పాలనాధికారులు ముఖ్యముగా రెవెన్యూశాఖ నుండే తీసుకోబడుతారని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో పాదించవలసిన పనులనుగూర్చి ప్రస్తావిస్తూ వర్షములు క్రమంగా లేకపోవుట సాధారణంగా ఒకసమస్యగా తయారౌతుందని, పరిస్థితులను అదుపుటకు హెచ్చుచర్యలు తీసుకోవాలో కలెక్టరే సూచించాలని, గ్రామాలందలి పరిస్థితులను వారుచూచి అవసరమైన ప్రణాళికలను పథకాలను నిర్ధారించే కాటక పరిస్థితుల కనుగుణ్యంగా తడబడుటే నివారణ చర్యలకు పూనుకోవాలని పాగుయోగ్యమైన బంజరు భూములను, గృహ నిర్మాణస్థలాలను గ్రామాలందలి హరిజనులకు, యితరులకు కేటాయించుటలోగల యిబ్బందులన్నిటిని తొలగించి సులభమార్గాలన్వేషించాలని, హరిజనులకు కేటాయింపులు జరుగు విషయంలో చాలా మందకొడితనం వుందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

"ఉత్పత్తి నధికంచేసే త్వరిత ఫలితాల నిచ్చుటకు చిన్న తరహా నీటి వనరులు అధిక పాత్ర వహిస్తాయి. వీటికి పెచ్చు ప్రాధాన్యయివ్వాలి. బుడముల, పన్నిడీలను రైతులకునిర్ణయించిన సమయంలో పంపకం చేయాలి కాని వాటిని ల్యాప్స్ కానివ్వగూడదు, ఈ డబ్బువల్ల గ్రామస్థులు సరియైన లాభం పొందునట్లు కలెక్టర్లు చూడాలి. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలంటే రెవెన్యూ అధికారులు బకాయిలను వసూలు చేయుటలో గట్టిచర్యలు తీసుకోవాలి." అని ఉపముఖ్యమంత్రి అన్నారు.

కలెక్టర్లు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుటకు ఆ ప్రమత్తులై యుండాలని, భూమిని సేకరించు ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వధనాన్ని నిర్దాక్షిణ్యంగా మార్కెట్ ధరల కన్నా అధికం చెల్లించి వ్యయపరుస్తున్నారని, యీ విషయంలో ప్రభుత్వం అపుడపుడు తాకీదు కూడా యిచ్చిందని, వివిధ జిల్లా శాఖాధికార్లు అపుడపుడు పరిశీలనలు జరుపుట విధి అని, క్రింది అధికారులను వారు మందలించుట కన్నా వేరే మార్గాంతరమేమీ లేదని, ప్రజలనుండి వచ్చు ఫిర్యాదులను రాకుండా కలెక్టర్లు చూడాలని శ్రీ రంగారెడ్డి కోరారు.

జాల్లిహాల్లో కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా పరిపాలనకు సంబంధించిన రిలేన్యూసిస్తు బకాయిలు వికేంద్రీకరణ కార్యక్రమం, భూములులేని, హరిజనులకు భూములపంపకం మొదలైన విషయాలను ప్రస్తావించారు. ఇక్కడ ప్రయోగాత్మకంగా అమలు పర్చబడ్డ వికేంద్రీకరణ విధానం జయప్రదమైందని ఆయన పేర్కొంటూ జాయింట్ కలెక్టర్‌ను జిల్లాపరిషత్ వ్యవహారాలను చూడటానికి నియోగించటం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ దృష్టితో జిల్లా పరిపాలనలో మార్పులు తీసుకువచ్చి దానిని పురస్కరించుటకై యీ సమావేశంలో (అధికార్లు) యోచన చేయాలని ముఖ్యమంత్రి సూచన చేశారు. ప్రజాస్వామ్య సంస్థలకు ప్రాణనిధ్యం వహించుటలో అధికారులు ఆనధికారులు ఒకరినొకరు అర్థం చేసుకొని సహకరించుకొనుటకు ముఖ్యమంత్రి సంతృప్తిని తెలుపుతూ సభలంలో చెప్పుకోదగిన సంబంధించిన వాటాధనం చేరటం లేదని జిల్లాపరిషత్తులు, పంచాయతీసమితులు కొన్ని ఫిర్యాదులను చేశాయని ఆలోపాలు తర్వలోనే సవరించబడతాయని ఆయన చెప్పిందారు.

భూముల పంపకం, యిండ్ల స్థలాల కేటాయింపుల విషయంలో జరుగుచున్న ఆలస్యం గురించి ఫిర్యాదులు వచ్చాయని దీనిని తొలగించుటకు భూమి స్వాధీనపు చట్టాన్ని సవరించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో వున్నదని, యీమార్పు జరిగినతర్వాత కలెక్టర్లు భూములను స్వాధీనంచేసుకొనుటకు పూర్తి అధికారాలను కలిగి వుంటారని, అప్పుడు 2 మాసాల గడువులో భూములను కైవసం చేసుకొని నిర్ణీత కాలంలో యీవ్యవహారాన్ని పూర్తిచేయుటకు వీలేర్పడు తుందని శ్రీ సంజీవయ్య వివరించారు. తెలంగాణా ప్రాంతంలోవున్న బంజర్లలో 10 శాతం పచ్చిక బీడులకు ప్రత్యేకించటం జరిగిందని ఆంధ్రప్రాంతంలో కూడా యీపనికాన్ని కల్పించాలన్న ఆలోచన కలదని, యీఅంశాలన్నిటిని పరిశీలించి నిర్మాణాత్మకమైన సూచనలను చేయవలసిందని కలెక్టర్లకు ముఖ్యమంత్రివిజ్ఞప్తిచేశారు.

స్వల్ప మొత్తముల పొదుపుఉద్యమం, బహుమతి బాండ్ల అమ్మకాలను గురించి తగినంత శ్రద్ధతీసుకొని ప్రజలలో అవి ప్రచారమగునట్లు కలెక్టర్లు జిల్లా అధికారులు కృషిచేయాలని, తృతీయ ప్రణాళిక పథకాలు సఫలం కావడానికి ఇవిధానాన్ని సమకూరుస్తాయన్నది గమనించాలని ప్రజలతో కలెక్టర్లు సన్నిహిత సంబంధాలను పెట్టుకోవాలని తద్వారా ప్రణాళిక పట్ల వారికి ఆసక్తి, అభిలాష కల్పించాలని ఆయన సలహాయిచ్చారు రిలేన్యూసిస్తు బకాయిలను వెంటనే వసూలు చేయాలని శ్రీ దామోదరం సంజీవయ్య అధికార్లకు చెప్పారు.

రాయలసీమ ప్రాంతంలో తిరిగి కటువు పరిస్థితులు తలెత్తాయనివాటిని నివారించడానికి రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు అవసరమైన చర్యతీసుకొంటున్నాయన్నారు.

తెలంగాణా ప్రాంతపు గ్రామాధికారులకు చెందు వారసత్వపుహక్కుకు సంబంధించినంత వరకు సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పులో పేర్కొన్న అంశాలను వర్తింపచేసే విషయమై రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి తెలియచేస్తూ యీరాష్ట్రంలో వచ్చే సంవత్సరం సాధారణఎన్నికలు నిర్వహించబడతాయని దీని దృష్ట్యా పోలీసుశాఖతో కలుపుకొని జిల్లా అధికారులకు నిర్వహించవలసినకార్యక్రమాలు పెరుగుతాయని శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పుటకు ఓర్పుతో కృషిచేయాలని పరిస్థితులలో యెలాంటి లోటుపాట్లు యేర్పడకుండా దానిని పరిరక్షించుటలో అందరు యిలోధిరంగా కృషిచేయాలని అధికారులకు గుర్తుచేస్తున్నామన్నారు.

1,60,61 లో భారత దేశంలో 4 కోట్ల 70 లక్షల టన్నులవరి

లండన్, ఏప్రిల్ 14

1960-61 లో భారత దేశంలో 4 కోట్ల 70 లక్షల టన్నుల వరిపండిందని కామన్వెల్తు ఆర్థిక సంఘం అంచనా వేసింది. బియ్యం లెక్కలో అయితే 3,09,00,000 టన్నులు ఇంత వరి ఇతివరకెన్నడూ భారత దేశములో పండలేదు

పాకిస్తాన్‌లో 145,00,000 టన్నుల వరి పండినది 1959 లోకంటే ఎక్కువ బియ్యం వాడిన్యం 1960 లో జరిగినది.

నగర పోలీసు శాఖ కృషి:

అసాంఘిక శక్తుల నిర్మూలనమే లక్ష్యం

అదుపుమీరిపోయిన నేర పరిస్థితివల్ల పోలీసులు ఉద్యమించారన్నవదంతులకు శ్రీసాతూర్ ఖండన

(మా విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 14

నగరంలో సాంఘిక వ్యతిరేకశక్తుల కెరడను నిర్మూలించడానికి నగర పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయనీ గత పక్షం రోజులుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, హత్యాప్రయత్నాలూ జరుగలేదనీ నగరపోలీసు కమీషనర్ శ్రీ ఎస్.పి. సాతూర్ నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

చార్మినార్ ప్రాంతం గుండాగిరీకి నిలయమైపోయిందనీ యీ మధ్య ఆప్రాంతంలో కొట్టికి పొక్కకుండా జరిగిన అనేక హత్యాప్రయత్నాలే పోలీసుల యిప్పటి ఉద్యమానికిమూలమనీ ప్రచారమౌతున్న వదంతుల వాయన ఖండించారు. గత జనవరి నుండి యిప్పటివరకూ చార్మినార్ ప్రాంతంలో జరిగిన కత్తిపోట్ల కేసులు పాల్గు మాత్రమేనని ఆయన వివరించారు.

నగరంలో శాంతి భద్రతలపరిస్థితిని గురించి ఏదైనా సంఘటన జరిగితే దాని నిజస్వరూపాన్ని గురించి ప్రజలవారికి తెలియజేయడం ద్వారా వదంతుల్ని అపోహాల్ని అరికట్టేందుకు వీలుగా ఒక పోలీసు సమాచార విభాగాన్ని ఒక ఉన్నతాధికారి ఆధీనంలో నిర్వహించాలన్న సూచనను శ్రీ సాతూర్ పరిశీలించగలనన్నారు. నగరంలో హోటళ్లను 12 గంటలతర్వాత మూసివేయిస్తున్నట్లే సినిమాలను గూడా అసమయాన మూసివేయించే ప్రతిపాదనపైకూడా ఆయన ఆలోచించగలనని చెప్పారు.

నగర పోలీసుశాఖ కృషిని వివరిస్తూ శ్రీ సాతూర్ సట్టా వ్యాపారాన్ని నిరోధించేందుకు చిన్నచిన్న చౌట్లను శాఖ వారీ కేంద్రాలమీద దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. రాత్రిపూట కాలిపడకన, పోలీసు శకటాలమీద తీవ్రంగా గస్తీ ఏర్పాటైందనీ యీ గస్తీని గల్లీల్లోకూడా నిర్వహించడానికి తన అధికారులకు ఆదేశాలిస్తున్నానని శ్రీ సాతూర్ తెలిపారు. పోలీసువారు ఎవరినైనా అనుమానం మీద అటకాయించడం జరిగితే అది రాత్రి 2 నుండి 4 వరకు మాత్రమే అనుసరణలో వుంటున్నదన్నారు. ఈ కృషి ప్రత్యేకం సైకిల్ రిక్షాలు కొనమే ఉద్దేశాన్ని బలపరిచేదనీ అసాంఘిక శక్తుల నిర్మూలనమే దీని లక్ష్యమనీ శ్రీ సాతూర్ స్పష్టపరిచారు క్లబ్బులతో జరిగే అసాంఘిక కార్యకలాపాల విషయంలో కూడ నగర పోలీసుశాఖ తగు జాగ్రత్తలు గైకొనగలదనీ నగరంలో నమోదైన క్లబ్బులు 29 ఉండగా నమోదుగాని క్లబ్బులెన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలేమిటో దర్యాప్తు చేయబడుతున్నదని ఆయన అన్నారు.

నగరంలో కేవలం రౌడీలుగా ప్రఖ్యాతులైనవారు 226 మంది ఉన్నారని వీరిలో 181 మందిపై యీవరకే చర్యలు తీసుకోబడ్డాయనీ శ్రీ సాతూర్ వెల్లడించారు.

స్టేట్ బ్యాంకు గుమాస్తా గాయపడిన సంఘటనను గురించి ప్రస్తావించి శ్రీ సాతూర్ అది హత్యాప్రయత్నమని గట్టిగా చెప్పలేమనీ యింకా దర్యాప్తు సాగుతున్నదనీ అన్నారు. ఆ గుమస్తా బ్యాంకు పోయివచ్చి కూర్చుని గుండె నొప్పిగా ఉందన్నాడట. పైగా ఎవరో వెనకనుండివచ్చి పొడిచారన్నాడట చొక్కాని పిచ్చి చూస్తే గుండెపైన కొద్దిగా చీలుకు పోయినట్లు కనిపించాయట పైగా చొక్కాకు ఎట్టి చిరుగులాని మరకలాని లేవట అతనికి చికిత్స జరుగుతున్నదని శ్రీ సాతూర్ వివరించారు.

నగర పోలీసుశాఖ కొన్ని కొన్ని రోజులు కొన్ని రకాల నేరాల నిరోధంపై కేంద్రీకృత కృషిజరపదలుస్తున్నట్లాయన తెలిపారు.

శ్రీ సాతూర్ నగర పోలీసు కమీషనరుగా యీనెల 8 వ తేదీన భాధ్యత తీసుకున్నారు. నేడు విలేఖరుల గోష్ఠిలో స్పెషల్ బ్రాంచి డిప్యూటీ కమీషనర్ శ్రీ ఎల్. శె విక్టర్, ఇతర విభాగాల డిప్యూటీ కమీషనర్లు కూడా పాల్గొన్నారు.

అభ్యుదయ పథకాల అమలునకుసమన్వయ దృష్టి అవసరం

జిల్లా కలెక్టర్ హితవు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్‌భాజా మహబూబ్ హుస్సేన్, యీ నెల 16 న జరిగిన జిల్లా పరిషత్ మొదటిస్థాయీ సంఘ సమావేశములో మాట్లాడుతూ అధికారులు అనధికారులు నిర్మాణ కార్యక్రమాలు, దేశాభివృద్ధి కార్యక్రమాలు అమలు పరచుటలో సమన్వయ దృష్టితో సమిష్టిగా వ్యవహరించాలని సలహా యిచ్చారు.

తరువాత జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి. రాజగోపాలరావు, వాణిజ్య పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టర్ కె. వి. ఎస్. గుప్త ప్రసంగించారు

పోర్చుగీసు రక్షణ శాఖ

ప్రధానమంత్రి స్వీకరించినట్లు అధికార రీత్యా ప్రకటన

లిస్బన్, ఏప్రిల్ 14

పోర్చుగీసు ప్రధాని డా॥ ఆంటోనియో సాలాజార్ తన మంత్రి వర్గమును తక్షణతక్షణ చేసిన సందర్భంలో నిన్న రక్షణ మంత్రిత్వశాఖను స్వయంగా స్వీకరించాడు. రక్షణ, సైన్యము మరియు విదేశీయాంగ రాయబారులు, సైనిక మరియు విదేశీయాంగ పాలనలోని అండర్ సెక్రెటరీలలో మార్పు జరిగినట్లు యిచట అధికార రీత్యా ప్రకటింపబడింది.

కోలార్ బంగారు గనులు

కేంద్రమే యాజమాన్యం వహిస్తుందట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ప్రస్తుతం మైసూరు ప్రభుత్వ యాజమాన్యంలోనున్న కోలార్ బంగారు గనులను స్వాధీనపరచుకొని కేంద్రమే యాజమాన్యం వహించాలను ప్రతిపాదనను భారత ప్రభుత్వం పరిశీలించుచున్నదని నిన్న లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ తెలిపారు.

మైసూర్ ప్రభుత్వం యీవిషయమై సూత్రపాయంగా అంగీకరించిందని, కేంద్ర ప్రభుత్వం త్వరలోనే యేదోఒక నిర్ణయం తీసుకోగలదని మంత్రి అన్నారు.

కేంద్ర యాజమాన్యంలో బంగారు గనులు పనిచేయు విధానంలో మార్పు రాగలదని, తత్ఫలితంగా గనులను సక్రమంగా వినియోగించుట జరుగుతుందని, కేంద్రం చేపట్టినా గనులను నడుపుటలో మైసూర్ ప్రభుత్వాన్ని కూడా కట్టుకొను తలంపున్నదని, గనులను ప్రభుత్వశాఖగా నడుపాలా లేక ఒక కార్పొరేషన్ రీతిలోనా అనువిషయమై ప్రభుత్వమింకా పరిశీలించుచున్నదని మంత్రి చెల్లడించారు.

నిజామాబాద్‌లో వైద్య కళాశాల

తృతీయ ప్రణాళికా కాలంలో స్థాపించుటకు సన్నాహాలు

నిజామాబాద్, ఏప్రిల్ 14

తృతీయ ప్రణాళికా కాలంలో నిజామాబాద్‌లో వైద్య కళాశాలను స్థాపించునిమిత్తం మల్లారం దగ్గర 100 ఎకరముల భూమిని కేటాయించుటకు రెవిన్యూ అధికారి కోరబడినారు.

స్థానిక వైద్యాలయములోని బెడ్ల సంఖ్యను 500 కు పెంచి కళాశాలకు అనుబంధంచేయు యోచన వుంది. ప్రస్తుతము 200 బెడ్లు మాత్రమే యున్నవి.

శాఖాశాలందలి వైద్యాలయాలందు బెడ్లసంఖ్య 50 వరకు పెంచడం తుందట తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరం విడుకుంద, చులకొండ ఆస్పత్రులలో 20 బెడ్లకు సౌకర్యం కలిగించబడుతుంది. కన్ను, ముక్కు, గొంతు చికిత్సాసౌకర్యాలు కల్పించుటేకాక ఒక సంచార వైద్యాలయమునుకూడ యేర్పాటు చేయు యోచనవుంది నర్సుల శిక్షణ పాఠశాలకూడ ఒకటి స్థాపించబడుతుందట.

శాఖాశా ఆస్పత్రులలో క్షయ, దంత, కంటి జబ్బులకు చికిత్సా సౌకర్యములు, కుటుంబ నియంత్రణ సౌకర్యాలు కల్పించుటేకాక బ్లడ్ బ్యాంకులు స్థాపించబడునని జిల్లా వైద్యాధికారి తెలియజేశారు

నిజామాబాదులో తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో 25 గురు క్షయ రోగులకు చికిత్స చేయు సౌకర్యము, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణము వైద్యశాఖ చేపట్టనున్న యితర పనులలో పేర్కొనగలిగియున్నవి.

అతివరలో ఒకవైద్య నిపుణుల బృందము జిల్లాను పర్యటించి వైద్య సదుపాయాలను విస్తరించు విషయంలో సలహాలిస్తుందని కూడ జిల్లా వైద్యాధికారి డా॥ గులాంనబి వెల్లడించారు. (మా. వి.)

'బిటను పాడిక్షేత్రాల్లో' 'శుభ్రత ప్రశంసనీయం'

శ్రీ కళ్యాణ్‌కుమార్ గుప్త అభిప్రాయం

లండన్, ఏప్రిల్ 14

పాలను నిలవచేసి, పంపిణీ చేయడంలో ఆధునిక పద్ధతులను కొలంబో సాంకేతిక సహకార పథకం ప్రకారం ఆరునెలలు బ్రిటన్‌లో శ్రీ కల్యాణ్ కుమార్ గుప్త నేర్చుకున్నారు యునైటెడ్ కింగ్‌డమ్‌లో చాలా పాడిక్షేత్రాలను చూచారు. శ్రీ గుప్త పాలపంచి మీగడ, వెన్న జున్ను పాలపొడి వంటివి తయారుచేసే, శీతలపరిచే ఆధునిక పద్ధతులనుపరిశీలించారు "బ్రిటన్‌లో పాడిక్షేత్రాలు చాలా శుభ్రంగా ఉంటాయి నేనుచూచిన క్షేత్రాలన్నింటిలో విద్యుచ్ఛక్తితో పనిచేసే చిన్నచిన్న యంత్రాలను పాలుతీయడానికి వాడుతున్నారు. పశుపోషణలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించుతున్నారు" అన్నారు శ్రీ గుప్త.

గతమాసం నాగపూర్ అల్లరుల వల్లదాదాపురు 2 లక్షలఆస్తినష్టం

బొంబాయి, ఏప్రిల్ 14

మార్చి 30, 31 తేదీలలో నాగపూర్‌లో జరిగిన అల్లరులకు సంబంధించి నాగపూర్‌లో నిర్వహించిన ప్రదర్శనం ఫలితంగా 1,95,000 ఆస్తినష్టమైందని నిన్న మహారాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ వెల్లడించారు.

ముఖ్యమంత్రి 43 వ జన్మదినమును జరుపుటకు నాగపూర్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించగా సమితి నిర్ణయానికి తెలుపుతూ ప్రదర్శనలు చేసింది. తత్ఫలితంగా పోలీసు కాల్పులు కూడ జరిగినవి ప్రదర్శనల అల్లరివల్ల వైద్యోత్తరాల ఆస్తినష్టం కలిగింది.

మానవుని రోదసియాత్ర అత్యద్భుతం

అమృత్‌సర్ బహిరంగసభలో నెహ్రూ అభిప్రాయం

అమృత్‌సర్, ఏప్రిల్ 14

రష్యా మొట్టమొదటి పర్యాయం మానవుడిలో కూడిన అంతరిక్షనౌకను రోదసిలోకి అంపి తిరిగి సురక్షితంగా అనుకున్నచోట భూమిపై దింపుట అత్యద్భుతమైన విషయమని నిన్న ప్రధాని శ్రీ నెహ్రూ అభివర్ణించారు. ఇట్టి అభివృద్ధుల వల్ల మానవుని ఆలోచన, జీవితంపై యెట్టి ప్రభావం పడుతుందో యోచించుమని ఆయన భారతీయులను కోరారు.

నిన్నిచట ఒక బహిరంగ సభలో వుపన్యసిస్తూ "మొదట అంతరిక్షంలో ప్రయాణించిన వ్యక్తి భూమ్యాకర్షణ ప్రభావంలేని అచట బరువులేనితనాన్ని గ్రహించి తానొక వింతవ్యక్తిగా భావించియుంటాడు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

రైల్వే వారోత్సవాలు

రైల్వే సిబ్బంది సాంస్కృతిక సంఘం ప్రారంభోత్సవం

డివిజనల్ సూపరింటెండెంట్ చే

సికింద్రాబాదు, ఏప్రిల్ 14

రైల్వే వారోత్సవాల సందర్భములో సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ రఫీహైదరీ నిన్న సాయంత్రం డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయ సిబ్బందికి చెందిన సాంస్కృతికసంఘానికి ప్రారంభోత్సవంచేశారు.

కార్మిక సంక్షేమ శాఖ యిన్స్పెక్టర్ శ్రీ ఎన్. రాఘవేంద్రరావు, శ్రీ రఫీహైదరీ సభికులకు స్వాగతం చెప్పారు శ్రీ రఫీహైదరీ చేసిన ప్రసంగంలో రైల్వే సిబ్బంది యీసంస్థను సంఘటితపరచుకు వారిని అభినందించి సంఘ అభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు తర్వాత సాంస్కృతిక సంఘ యాజమాన్యాన భరతవాట్యము గావ కచేరి జరిగినది

కార్యక్రమానికి రైల్వే సిబ్బంది అధికారులు కుటుంబాలతో 2 వేలకు పైగా హాజరైనారు. డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. కె. నరేశన్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ ఆర్ పి.సింగ్, డివిజనల్ యింజనీరు శ్రీ రామచంద్రన్, డి. మెకానికల్ యింజనీర్ శ్రీ జి. సింగ్, డి. ఎలక్ట్రికల్ యింజనీర్ శ్రీ ఎ. కె. విమాధవన్ అసిస్టెంట్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ యం. భాస్కర్, అసిస్టెంట్ యింజనీర్ శ్రీ ఆర్ ఎస్ శర్మ కార్యక్రమానికి వచ్చిన వారిలో కలరు.

ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం

రైల్వేసప్తాహ సందర్భంలో లాలాగూడాలోని రైల్వే మిక్స్డ్ మిడిల్ స్కూల్‌లో యేర్పాటు చేయబడిన ఆస్పత్రిపాత్రల ఎగ్జిబిషన్‌ను సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ నిన్న ప్రారంభోత్సవంచేశారు. ఎగ్జిబిషన్‌లో ఫొటో చిత్రాలు చిత్రలేఖన చిత్రాలు అల్లికపద్ధతులు. చేతివృత్తుల ద్వారా తయారైన వస్తువులు వుంచబడ్డాయి. ఉపన్యాసం యీ నెల 15 వరకు నిర్వహించబడుతుంది.

డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ ఆర్ పి సింగ్ శ్రీ రఫీహైదరీకి అభినందనలు స్వాగతంచెప్పారు శ్రీ రఫీహైదరీ చేసిన ప్రసంగంలో యీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయుటకు కృషి చేసిన విద్యార్థులను అభినందించి, వారు కళాతృష్ణను పెంపొందించుకొనుటకు ఉపాధ్యాయులు తగినంత ప్రోత్సాహమివ్వాలన్నారు.

విద్యావంతులకు రేడియో, ఆటోమొబైల్ సర్వీసింగ్‌లో స్వల్పకాల శిక్షణ

రాష్ట్రప్రభుత్వంచే నొమ్ము కేటాయింపు

హైదరాబాదు, ఏప్రిల్ 14

ఆటోమొబైల్, రేడియో సర్వీసింగ్‌లలో (మోటారు, రేడియో మరమ్మత్తులలో) స్వల్పకాలిక శిక్షణ యిచ్చే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిసొమ్ము మంజూరు చేసింది.

వ్యవసాయ, వాణిజ్య, రవాణా రంగాలలో యిటీవల కనపడుతున్న అభివృద్ధి దృష్ట్యా (ఆటోమొబైల్స్) మోటారు వాహనాల వాడకం పెరిగింది. వీటి వాడకంద్వారా సరియైన పరీక్షింగుస్టేషన్లు లేనందువల్ల అవసరమైన ఖర్చులకు లోనుకావలసి వస్తున్నది. ప్రస్తుతమున్న వర్కుషాపులు పూర్తి హంగులు లేకుండా వుండటమే కాక పరిమితముగా వున్నవి ఈపథకంద్వారా విద్యార్థులకు శిక్షణ యివ్వడానికి అయ్యే పాలు పరి ఖర్చులకు రు. 39 వేల 2 వందలు, నాన్ రికర్రింగు ఖర్చులకు రు 5 లక్షల 78 వేలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

రేడియో సర్వీసింగు పథకంద్వారా విద్యార్థులకు శిక్షణగావడానికయ్యే వారికి ఖర్చులకు రు. 82 వేల 2 వందలు నాన్ రికరింగు ఖర్చులకు ఒక లక్ష 49 వేల 5 వందలు ప్రభుత్వం మంజూరు చేసింది.

లావోస్‌పై 14 రాజ్యాల సమావేశం

ఫ్నామ్‌పెన్హ్లు అమోదయోగ్యం కాకున్న జెనీవాలో జరుపాలని

కాంబోడియా సూచన

ఫ్నామ్‌పెన్హ్లు, ఏప్రిల్ 14

లావోస్‌పై 14 రాజ్యాల సమావేశములు ఫ్నామ్‌పెన్హ్లు ఆమోదయోగ్యం కాకున్న జెనీవాలో సమావేశములు జరిగేలా యేర్పాటు చేయాలని నిన్న కాంబోడియా ప్రభుత్వం సూచించిందని కాంబోడియా వార్తా సంస్థ ప్రకటించింది

లావోస్ పరిస్థితులను చక్కదిద్దుటకు మొట్టమొదట 14 రాజ్యాల సమావేశము జరుగాలని, ఒక యుద్ధ విరామ సంఘాన్ని యేర్పాటుచేసి యుద్ధము నరికట్టాలని, ఆ తర్వాత లావోస్‌కు తటస్థంగా తీసుకుంటుకు సమావేశము ఏర్పాటుచేయాలని ప్రకటనలో యుందట.

"లావోస్‌లో శాంతి స్థాపించుటకు 14 దేశాలపైనుండి యింకే విధంగా కూడ ఆటంకం కలిగి వెళ్లకూడదు" అని కూడ ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

బ్రిటన్ వలస రాజ్యాలకు స్వాతంత్ర్య మివ్వాలి

లేకున్న కామన్వెల్తు సభ్య దేశాలు రాజీనామాయివ్వాలని ఆఫ్రేషియా సంఘ తీర్మానం

కాంపుంగ్, ఏప్రిల్ 14

ఆఫ్రేషియా ప్రాంతములకు బ్రిటన్ వలస ప్రాంతాలకు స్వాతంత్ర్యము నివ్వకున్నచో కామన్వెల్తు సభ్యదేశాలు తమ రాజీనామాలను సమర్పించాలని అభ్యర్థిస్తూ నిన్నిచట ఆఫ్రేషియా ప్రజల సమైక్

సారమండల పరిమాణం

నిర్ణయి చుటకు అమెరికా శాస్త్రవేత్తల కృషి

వాషింగ్‌టన్, ఏప్రిల్ 14

మేమాంతో కప్పబడి ఉన్న శుక్రగ్రహాన్ని గురించి తెలుసు కోటానికి అమెరికన్ శాస్త్రవేత్తలు భూమి నుంచి శుక్రగ్రహానికి రేడియో సంకేతాలు పంపుతున్నారు

నేషనల్ ఏరోనాటిక్సు అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) శాటూరన్ గోల్డ్‌స్టోన్ (కాలిఫోర్నియా)లోని 85 అడుగుల వ్యాసముగల రెండు రేడియో పళాలు మార్చి 10న తొలిసారిగా స్పష్టమైన, బలమైన, త్వరగా కదిపెట్టటానికి వీలైన రేడియో సంకేతాలను శుక్రగ్రహానికి పంపి, తిరిగి రప్పించగలిగినవని నాసా తెలిపింది. 7 కోట్ల మైళ్ళ దూరము వయసించగల సంకేతాల ప్రసారాన్ని మళ్ళా మార్చి 14, 15 తేదీలలో చేయటము జరిగింది. రేడియో సంకేతాల్ద్వారా శుక్రగ్రహాన్ని అధ్యయనం చేసి ఈ రెండు మాసాల ప్రయోగ కార్యక్రమము ఏప్రిల్ 11న శుక్రగ్రహం భూమికి అతి సమీపస్థానికి వచ్చినప్పుడు పరాకాష్ఠ నందు కోగలదు. అప్పటినుంచి శుక్రగ్రహము భూమికి దగ్గరగా 19 మాసాల పాటు ఉంటుంది. అప్పుడు భూమి-శుక్రగ్రహము మధ్య దూరం 2 కోట్ల 62 లక్షల మైళ్ళు మాత్రమే కాగలదు.

శుక్రగ్రహము తన చుట్టూ తాను తిరుగుతుందో-ఒక వేళ అలా తిరిగే పక్షానే యెంత వేగముగా తిరుగుతుందో. శుక్రగ్రహము ఉపరితల స్వరూపస్వభావ మేమిటో తెలుసుకోవటము ఈ పరిశోధనల లక్ష్యము అని నాసా తెలిపింది.

భూమి, శుక్రగ్రహాల మధ్య దూరాన్ని కచ్చితముగా లెక్కకట్టటము ద్వారా సమారు 9 కోట్ల 30 లక్షల మైళ్ళు ఉన్న ఖగోళము పరిధిని కొలిచే విధానము తెలుసుకోగలుతని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు ఇప్పుడు 10,000 మైళ్ళవరకు మాత్రమే కచ్చితముగా కొలవటానికి వీలున్నది.

ఇతర శాస్త్రవేత్తలు శుక్రగ్రహం నుంచి సంకేతాలను అందుకోగలిగారని నాసా తెలిపింది. "విస్తృత పరిశీలన, ప్రోసెసింగుతో పని లేకుండా కక్షణమే ఈ సంకేతాలను గుర్తు పట్టగలగటము ఇదే ప్రథమము."

ఈ సంకేతాలు శాంతి వేగము (సెకండుకు 186,000 మైళ్ళు)తో 6 1/2 నిమిషాలలో భూమినుంచి శుక్రగ్రహానికి పయనించి తిరిగి భూమికి చేరినవి.

గోల్డ్‌స్టోన్ ప్రసార ఫలితాన్ని సంకేతాలు అందుకొనే కనల ఫలితాల ప్రకారం 7 మైళ్ళ దూరానే వర్తాటు కలిగాయి. సంకేతాలు ఒకదాని వెనుక మరొకటి అనుసరించటం ఇట్లా దూరదూరంగా ఉన్నాయి కలిగాయి. ఇది సెకండుకు 1,000 మైళ్ళ చొప్పున సైకిళ్ళులో 10 కలో కాస్త శక్తిని వినియోగించుకొని శుక్రగ్రహానికి సంకేతాలు ప్రసారము చేస్తున్నది. అంతదూరానికి సంకేతాలు ప్రసారము చేయటానికి ఇతర ట్రాన్స్‌మిటర్లతో పోల్చిచూచినప్పుడు ఈ శక్తి స్వల్పమైనదని చెప్పవచ్చును. ఈ సంకేతాలను రూపొందించిన మేజర్, యాంప్లిఫయర్ అనుకున్న రిసీవరు అందుకొంటుంది. ఈ రిసీవరువల్ల ఇనంగే నేపథ్య ధ్వనులను ఈ మేజర్ తగ్గిస్తుంది. యాంప్లిఫయర్ సంకేతాలు బలంగా, తీగ్రగా విడుదలయ్యేటట్లు చేస్తుంది.

గోల్డ్‌స్టోన్ ఎంటెన్నాలను వాసా కాంట్రాక్టు క్రింద పనిచేస్తున్న కాలిఫోర్నియా టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ కాలూకు జెట్ ప్రొపెల్లర్ లేబొరేటరీ నిర్వహిస్తున్నది. ఉపగ్రహాలు, అంతరిక్ష అన్వేషక నౌకలతో సంప్రసారమయ్యే శాస్త్రసమాచారాన్ని సేకరించటానికి ఈ కేంద్రాలను ముఖ్యముగా వినియోగిస్తున్నారు

శుక్రగ్రహ అన్వేషణద్వారా లభించే ఇతర ఫలితాల విషయము అట్లా ఉంచి భూమి - శుక్రగ్రహము మధ్య సంకేతాల ప్రసారమే ఒక గొప్ప సాంకేతిక విజయముగా పరిగణిస్తున్నారు. రేడియో సంకేతము భూమినుంచి శుక్రగ్రహానికి, తిరిగి భూమికి ప్రయాణము చేయటానికి కచ్చితముగా ఎంతసేపు పట్టుతుందో శాస్త్రవేత్తలు తెలుసుకోటానికి ఈ ప్రయోగము తోడ్పడుతుంది గ్రహాల మధ్య దూరాన్ని కచ్చితముగా లెక్కకట్టటానికి కూడా ఇది తోడ్పడుతుంది సెకండ్లలోనే తక్షణమే గుర్తించగల సంకేతాలను తిరిగి రప్పించే విషయములో ఇప్పటివరకు కేంద్రీకృతమైన కృషి జరుగుతున్నది. ఒక పెండుకంటే ఎంతో తక్కువ కాలంలోనే ఈ సంకేతాలను గుర్తించటానికి ఇక ముందుకూడా కృషి చేస్తారు.

విజయవాడలోని ఆంధ్ర రోడ్డు రవాణా కార్పొరేషను పనివారల సంఘము. కార్మిక సంఘాల చట్టము క్రింద నమోదు చేయబడింది ఈ సంఘము అధ్యక్షుడు. ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు కానీ వెంకటరత్నం, షేక్ హుసేన్ గారలు వ్యవహరిస్తున్నారు

[illegible]

(కాలిఫోర్నియా రేడియో సమాచారము 15-4-1961)
15-4-1961 శనివారము

"కోపంబును లోభంబును
నేపారి మనంబు గలఁడ
నెప్పుడుఁ జింతా తాపంబు
నొందు సధనుం డాపదగా
క వ్విధము సుఖావహ
మగునే."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35230

15 ఏప్రిల్ 1961

శనివారము

మానవుని రోదసీ యానము

ఏప్రిల్ పన్నెండవ దినము ప్రపంచ చరిత్రలో మహాద్భుతము జరిగిన దినముగా గణించవచ్చును. శ్రీ జవహర్‌లాల్ వ్యాఖ్యానించినట్లు మానవుడు ప్రకృతిపై యీ దినమున బ్రహ్మాండమైన విజయమును సాధించినాడు. సోవియట్ శాస్త్రజ్ఞులు వాల్టాక్ అను అంతరిక్ష నౌకను మానవ సమేతముగా రోదసీ గహ్వరములోనికి విజయవంతముగా ప్రయోగించి వారు. రోదసిలోనికి వాల్టాకులో ప్రయాణించిన సోవియట్ పౌరుడు గగారిన్ నూట యెనిమిది నిమిషాల తరువాత క్షేమముగా, సురక్షితముగా తిరిగి భూమి మీదికి రప్పించబడినాడు. రోదసిలోనికి ప్రథమ పర్యాయము వెళ్ళిన మానవుడు గగారిన్. గగారిన్ సాహసము, సోవియట్ శాస్త్రజ్ఞుల ప్రతిభ ప్రతి మానవుని పులకితునిగా చేయగలదనుటలో యెట్టి సందేహమును లేదు ఈ విజయము సమస్త మానవజాతి విజయము. గగారిన్, సోవియట్ శాస్త్రజ్ఞులు అభినందనీయులు.

సోవియట్ సాధించిన ఈ అంతరిక్ష విజయము ఒక్కనాడు ఆకస్మికముగా జరిగినది కాదు. 1957 లో మొదటి స్పుత్నిక్‌ను ప్రయోగించుటతో యీ కార్యక్రమానికి ప్రస్తావన జరిగినది. నాటినుండి సోవియట్ అంతరిక్ష పరిశోధనలో అనేక ప్రయోగాలు, పరిశోధనలు జరిపినది. చంద్రగోళము లోనికి ల్యూనిక్‌ను ప్రయోగించినది. లైకా బలిదానమును మనము మరచిపోలేము. సోవియట్ దేశము కొద్ది రోజులలోనే అంతరిక్షమునకు మానవుని పంపి సురక్షితముగా క్రిందికిదింపగలదని అనేక మంది భావించియున్నారు. పదేపదేనవ ఐక్యరాజ్య సమితి ప్రారంభమావేశాలకు కృశ్చేవ్ హాజరయినపుడు సోవియట్ అంతరిక్షమునకు మానవునిపంపిన దను పదము తులు బయలుదేరియుండెను. కాని ఆవార్త సోవియట్ ప్రభుత్వముచే ధృవీకరింపబడి యుండలేదు. బహుశః అప్పుడు సోవియట్ ప్రయోగము విజయవంతము కాకపోయి యుండవచ్చును. సంధ్యా మార్పులను కలిగించినప్పటికిని సోవియట్ అంతరిక్ష విజయము అనుకోకుండా జరిగిన ఘటన కాదు. అంతరిక్ష అంశమునున్న ఆర్థ్రాన్వేషణ సమాచారాన్ని కార్యములు చేసి [illegible] శాస్త్రజ్ఞులు సాధించినారు.

విజ్ఞాన శాస్త్ర రంగములో సోవియట్ దేశము సాధించిన ఈ ఘనవిజయము కేవలము ఆ రంగమునకు మాత్రమే పరిమితము చేసియుంచుట సమంజసముగా నుండగలదు. శాస్త్రీయమైన యీ అఖండ విజయమును అంతర్జాతీయ రాజకీయాలలోనికి చొప్పించకుండా యుండుట మిక్కిలి అవసరము. శాస్త్రీయ రంగమున సాధించిన విజయములను బలముగా చూపి అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించబూనుట వివేకవంతము కాజాలదు. మన ప్రధాని సోవియట్ విజయమును గురించి వ్యాఖ్యానించుచు తెలిపినట్లు అంతరిక్షమును జయించ గలుగుతున్న మానవుడుభూగ్రహముపై సంకుచితమైన వైనగులాటలకు దిగుట హాస్యాస్పదముగా నుండగలదు.

అంతరిక్షమును జయించుటకు జరుగుతున్న బృహత్తరమైన పరిశోధన మానవాభ్యుదయమునకు, ప్రపంచశాంతికి మాత్రమే ఉద్దేశించబడుట శ్రేయస్కరము కాగలదు. శాస్త్రీయరంగములో నొక దేశము సాధించి విజయాలు మరొక దేశమునకు ప్రతిష్ఠా సమస్యలుగా మారవలసిన అవసరము యెంత మాత్రమును లేదు. ఆరోగ్యకరమైన పోటీవలన శాస్త్రీయ రంగమున యింకను మహోన్నతమైన విజయాలు సాధించ బడగలవని ఆశించవచ్చును.

ప్రాగాటూల్స్ సంస్థ విస్తృతీకరణ కార్యక్రమం

నగర శివార్లలో 870 ఎకరాల స్థలసేకరణ

హైద్రాబాదు, ఏప్రిల్ 14

సున్నితయంత్రి పరికరాలను ఉత్పత్తి చేసే భారీ పరిశ్రమలలో ప్రాగాటూల్స్ సంస్థ ఒకటి. 2 కోట్ల రూపాయల ఖర్చుతో యీ సంస్థను విస్తృతంచేయాలనే ప్రతిపాదనకలదు.

ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయుటకు వీలుగా హైద్రాబాదునగర శివార్లలో 870 ఎకరాల స్థలాన్ని సంస్థ యజమానులు సేకరించటం జరిగింది.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్

సంస్థ కృషి

హైద్రాబాదు, ఏప్రిల్ 14

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ (కార్పొరేషన్) గత డిసెంబరులో రిజిష్టర్డు సంస్థగా రూపొందిన తర్వాత యిప్పటికి రెండు పర్యాయములు సమావేశం కావలసింది. గ్యాసు సిలిండర్లు, ఫ్యాక్టరీలు నెలకొల్పే పథకం విషయంలో కార్పొరేషన్ కృషిచేస్తున్నది ఈ సంస్థ యితర (రకాలకు) తరగతులకు చెందిన 4 పథకాలను గురించి కూడ కృషి చేసింది.

ద్వితీయ అధికార భాషా సంఘం

నియమించకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

ద్వితీయ అధికారభాషాసంఘాన్ని యెట్టి పరిస్థితులలో కూడ నియమించకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని నిన్న లోకసభలో వెల్లడించబడింది

మరో సంఘాన్ని వేసి విషయ పరిష్కారము చేయాల్సినట్టి నూతన పరిస్థితులేవీ లేవని ప్రభుత్వం భావించి పై నిర్ణయం చేసినదని దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి శ్రీ కాశీకాసింగ్‌కు ప్రశ్నమూలక సమాధానములో తెలిపారు.

హైదరాబాదు గోటరీ క్లబ్ ఇచ్చిన సహకారంతో పరిశీలించి నిజాం దాన ధర్మపథకం సంస్థలు పుస్తకాలు అందచేసే పథకాన్ని అమలు పరచాలనే ఉద్దేశ్యముతో రూ. 1 లక్షలు విలువ కలిగిన పుస్తకాలను సమకూర్చుతున్నది ఈ పుస్తకాలను నగరశాఖాశాలలో విద్యార్థులు చదువుకొని వాటిని తిరిగి ఇచ్చే పద్ధతులపై సహకారం చేయటము జరుగుతుందని రోటరీక్లబ్ అధ్యక్షులు మొన్నరాత్రి వెల్లడించారు.

లోకసభ ప్రశ్నోత్తరాలు:

మే ఆఖరుకు దేశంలో 20 లక్షల టన్నుల చక్కెర నిలువ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

పంచదార ధరలను తగ్గించడానికి ముందు చెరుకు ధర తగ్గించడం అవసరం. చెరుకు రైతులకు ఎట్టి ఇబ్బందికలుగకుండా, ఎకరా పంటను పెంపొందించి చెరుకు ధరను తగ్గించవచ్చును. ఇందు నిమిత్తం తొలి, ద్వితీయ ప్రణాళిక కాలాలలో అమలు జరిగిన చెరుకువంట అభివృద్ధి పథకాలు యిప్పుడు కూడా అమలు జరుగుతాయి. కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప లోకసభలో లిఖిత సమాధానంలో పై సమాచారాన్ని తెలియచేశారు.

1961 మార్చి 31 వ తేదీనాటికి పంచదార మిల్లులవద్ద 18.67 లక్షల టన్నుల పంచదార నిలవ వున్నదనీ, 1960 మార్చి 31 వ తేదీనాటికి వున్న నిలవ 14.18 లక్షల టన్నులనీ, 1960 నవంబరు 1వ తేదీనాటికి చెరుకు పంట రావడం ప్రారంభమయ్యేనాటికి 5.42 లక్షల టన్నుల పంచదార నిలవ వున్నదనీ, మే ఆఖరునాటికి 20 లక్షల టన్నుల పంచదార నిలవ వుండగలదనీ, 1960 డిసెంబరు నుంచి 1961 మార్చి 31 లోపల 54,112 టన్నుల పంచదార ఎగుమతి అయినదనీ కేంద్ర ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప శ్రీ అనిరుద్ధసిన్హా ప్రశ్నలకు యిచ్చిన లిఖిత సమాధానంలో తెలియచేశారు.

సముద్రమార్గాన బొగ్గురవాణా

సముద్రమార్గాన 20 లక్షలటన్నుల బొగ్గును రవాణా చేసే పథకం 1961 మే 1వ తేదీనుంచి అమలులోకివస్తుందనీ, ప్రస్తుత 10 లక్షల టన్నులుగాక మరో 10 లక్షల టన్నుల బొగ్గును కలకత్తా నుంచి సముద్ర మార్గాన దక్షిణ పశ్చిమ భారత దేశాలకు సరఫరా చేయడానికి నిర్ణయించబడినదనీ అందుకు 42 నౌకలను సమకూర్చడానికి భారత కోస్తా వ్యవహారాల మహాసభ అంగీకరించిందనీ, కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖలో స్టేటుమంత్రి శ్రీ రాజ్ బహదూర్ లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంలో తెలియచేశారు.

కలకత్తా నుంచి బొగ్గు మద్రాసు, కడలూరు, తుత్తుకుడి, కొచ్చిన్, బొంబాయి, భావనగర్, పోర్ బందర్, సీకా రేవులకు రవాణా అవుతుందని కూడా చెప్పారు.

ప్రతినెలా 28,500 టన్నుల బొగ్గును పశ్చిమ భారత దేశానికి నౌకల ద్వారా రవాణా చేయడానికి బొగ్గు వ్యవహారాల కమిషనరు ఏర్పాట్లు చేశారని శ్రీ పి.సి. బరూవా ప్రశ్నకు శ్రీ రాజబహదూర్ సమాధానం చెప్పారు.

కోస్తా నౌకలలో బొంబాయికి బొగ్గు రవాణావల్ల బొంబాయిపోర్టు ట్రస్టుకు ఎట్టి ఇబ్బందులూ కలుగలేదనీ, తగినంతమంది కార్మికులు లేనందున బొగ్గు దిగుమతి కష్టమైనదనీ, ఆయన అన్నారు.

ఉపాహార పదార్థాలు

లోకసభలో శ్రీ వి. వి. వాయర్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప తృతీయ పంచవర్ష ప్రణాళిక నిమిత్తమై ఉపాహార పదార్థాలకు సంబంధించి రూపొందించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు సామాన్య భారతీయుని ఆహారంలో పోషక పదార్థాలను ఎక్కువ చేయాలనే దృష్టితో ఆ ఆహారంలో వైవిధ్యం కల్పించేందుకు గాను యీ ప్రతిపాదనలను రూపొందించారనీ, ఇప్పుడు అందుబాటులో ఉన్న సాధారణ ఆహార పదార్థాలనే కాకుండా ఇంతకుముందు తగినంతగా ఉపయోగించని ముడి పదార్థాలనుండి సుపోషకమైన ఆహారాన్ని తీసి వినియోగించడానికి వృథాఅయిపోతున్న ఆహార పదార్థాలను సేకరించే సక్రమముగా వినియోగంలోకి తేవడానికి యీ ప్రతిపాదనలు ఉద్దేశించబడ్డాయనీ కూడా ఆయన చెప్పారు. అనువైన తిండి అలవాట్లు అభివృద్ధి చూడడం, ఆహారం వృథాకాకుండా చూడడం; చౌకగా లభించే సమగ్రమైన మిశ్రమాహారాన్ని గురించి బాగా ప్రచారం చేయడం వంటి వాటికి సంబంధించిన ఉద్యమం యీ ప్రతిపాదనలలోని ఒక భాగమే అని కూడా చెప్పారాయన

రేడియో కేంద్ర కార్యక్రమ సలహా సంఘం

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

పార్లమెంటు సభ్యులు అయిన సర్వశ్రీ రామధారీసింహ్ దిన్కర్, పి. ఎం. రాజన్, అయ్యదేవర కాళేశ్వరరావు, రేడియో, సమాచార మంత్రిత్వశాఖకు అనుబంధమైన కేంద్ర కార్యక్రమ సలహా సంఘ సభ్యులుగా మరో రెండేళ్ళపాటు నియమితులయినారు.

ఇండియా రేడియో కార్యక్రమాలకు సంబంధించిన విధానాన్ని రూపొందించడంలో ఈ సలహా సంఘం మంత్రిత్వశాఖకు సలహాలు ఇస్తుంది.

అ. భా. సర్వసేవా సంఘాధ్యక్షులుగా శ్రీ చౌధరి ఎన్నిక

సర్వోదయపురము, ఏప్రిల్ 14

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి, సర్వోదయనాయకుడు శ్రీ నబాకృష్ణ చౌధరి నిన్న ఇచట అఖిలభారత సర్వసేవాసంఘాధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. పదవీవిరమణ చేయుచున్న శ్రీ వల్లభస్వామి యీవర్షాకాల సమావేశమునకు అధ్యక్షత వహించారు. శ్రీ చౌధరి తన నూతన కార్యవర్గమును త్వరలోనే ప్రకటిస్తారట.

అంతకుక్రితం కార్యనిర్వాహక వర్గ సంఘమునొక్క నాలుగు రోజుల పదస్సు కార్యనియమావళిని రూపొందించింది. ఈ పదస్సు యితర విషయాలతో పాటు వచ్చే ఎన్నికల విషయములో సంఘమునుపరించవలసిన విధానాన్ని, అధికార వికేంద్రీకరణ కార్యక్రమాన్ని చర్చిస్తుంది.

సర్వోదయ వాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ "ప్రజలకై స్వరాజ్యం" అనువ్యాసమును సమావేశంలో నుంచారు. ఈ వ్యాసంలో అడ్వాన్ టటర్ల కౌన్సిళ్లను యేర్పాటు చేయాలనీ, వాటిద్వారా విధాన, లోకసభల అభ్యర్థుల నిర్ణయం జరుగాలనీ ఆయన సూచించారు.

అఖిలభారత ఖాదీ, గ్రామోద్యోగ పరిశ్రమల ప్రదర్శనకు నిన్న శ్రీ శంకర్ రావ్ దేవ్ ప్రారంభోత్సవము జరిపారు. ఈ ప్రదర్శనలో దాదాపు 800 స్టాల్లు ఉన్నవి

పాప్రిడెంటుఫండు ప్రయోజనాలు స్టార్చి పరిశ్రమ సిబ్బందికి విస్తరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ఉద్యోగుల ప్రావిడెంటు ఫండ్లు చట్టం క్రింద నిర్బంధ విరాళ పద్ధతి ప్రావిడెంటు ఫండు ప్రయోజనాలను స్టార్చి పరిశ్రమలోనివారికి 1961 మే 31 వ తేదీనుంచి విస్తరింపచేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలే బియ్యపు మిల్లులు, పప్పుమిల్లులు, పిండిమిల్లులవారికి అదేపథకం విస్తరింపచేశారు 1952 లో ఆ చట్టం 6 పరిశ్రమలకు మాత్రం వర్తింపచేశారు ఇప్పుడు 48 పరిశ్రమలకు విస్తరించారు. 1960 డిసెంబర్ ఆఖరుకు ఆ చట్టం క్రిందకు వచ్చి మినహాయింపు సౌకర్యం ఇచ్చిన, ఇవ్వని సంస్థల సంఖ్య 8,81. వాటిలోని పశ్చుల మొత్తము సంఖ్య 28.19 లక్షలు. ముదరాలు పోను ఆ నిధిలో చేరివున్న మొత్తము రు. 193.45 కోట్లు.

లోకసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కె. సి. పంత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ఉత్తరప్రదేశ్ సుల్తాన్‌పూర్ నియోజకవర్గం నుండి లోకసభకు జరుగు ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయుటకు కీ. శే. శ్రీ గోవింద వల్లభ్ పంత్ కుమారుడు శ్రీ కె. సి. పంత్ (29) నిర్ణయింపబడినట్లు నేడు ఎ. ఐ. సి. సి కార్యాలయం ప్రకటించింది. ఈ ఉపఎన్నిక పండిత్ గోవింద మాలవీయ మరణమువల్ల సంభవించింది.

పండిత్ పంత్ మృతివల్ల రాజ్యసభ కేర్పడినఉపఎన్నికకు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను అధిష్ఠానవర్గం ఎన్నుకున్నదని కూడ ప్రకటించబడింది.

వచ్చేఎన్నికలలో పార్లమెంటుకు ఛాగ్లా పోటీచేస్తారట

న్యూయార్క్, ఏప్రిల్ 14

అమెరికాలోని భారత రాయబారి శ్రీ ఎమ్. సి. ఛాగ్లా రాయబారి పదవికి విరమించి రానున్న జనరల్ ఎన్నికలలో భారత పార్లమెంటుకు పోటీ చేయనున్నట్లు నిన్నిచట వెల్లడించారు. శ్రీ ఛాగ్లా వచ్చే జూన్ 9 న భారత దేశమునకు బయల్దేరి వెళుతారు.

తన రెండున్నర సంవత్సరాల రాయబార పదవి అనుభవాలను సమీక్షిస్తూ అమెరికా ప్రజల యోచనలో మార్పు కలిగిందని, తానిచటికి వచ్చినపుడు భారత దేశ తాటస్థ్యమును గూర్చి ప్రజలలో అపోహలుండేవని, యిప్పుడదంతా సమసి తటస్థ విధానమునకు గౌరవము కలిగిందని శ్రీ ఛాగ్లా వెల్లడించారు.

తక్కువ ఆదాయపు వారికి గృహముల కేటాయింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 14

"మల్లేపల్లి, పంజగుట్ట, మారేడ్‌పల్లి, లాలాపేట్ ప్రాంతాలలో తక్కువ ఆదాయపు గృహ పథకము క్రింద నిర్మించబడిన 44 మూడుగదుల గృహాలు, 94 రెండు గదుల గృహాలు కిరాయి కొనుగోలు పద్ధతిపై కేటాయించుటకు గృహ నిర్మాణ సంఘం నిర్ణయించింది. అభ్యర్థన పత్రములు బషీర్‌బాగ్ (హైద్రాబాద్) లోని గృహ నిర్మాణ సంఘ అసిస్టెంట్ హౌసింగ్ కమిషనర్‌కు 1961 మే 10 వ తేదీవరకు సమర్పించవచ్చును. పత్రములు రు. 2 మరియు అమ్మకపు పన్ను చెల్లించి గృహ నిర్మాణ కార్యాలయమునుండి పొందవచ్చును. రెండు గదుల గృహాలకు రు. 2[illegible]0, మూడు గదుల గృహాలకు రు. 800 ధరావతు పత్రముతోపాటు సంఘ కార్యాలయములోనే చెల్లించాలి" అని ఒక పత్రికా ప్రకటనలో పేర్కొనైనది.

స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రజలు ఐకమత్యంతో ఉండాలి

డా॥ రాజేంద్ర ప్రసాదు ఉద్బోధ

జలంధర్, ఏప్రిల్ 14

ప్రాంతీయ భాషా, మత, వర్గతత్వాల కతీతులై ప్రజలు దేశ స్వాతంత్ర్యమును రక్షించుకొనుటకు సమైక్యంగా యుండుట యెంతైనా అవసరమని మొన్న ఇచట ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు పొక్కి వక్కాణించారు.

"స్వాతంత్ర్యము ఐకమత్యమువల్ల సాధించబడింది దానిని రక్షించుకొనుటకుకూడ అట్టి ఐక్యతే అవసరం. స్వాతంత్ర్యము వార్జించుటకు దేశమెట్టి త్యాగాలను చేసిందో అట్టి త్యాగాలు రక్షించుకొనుటకు కూడ అవసరం" అని డా॥ ప్రసాద్ అన్నారు

భారత దేశమునకు ప్రఖ్యాతమైన గతచరిత్రయుంది- దాని ప్రజలు శత్రువులతో చేతులుకలిపిన సందర్భాలలోతప్ప మరెప్పుడూ దురాక్రమణదారులకు లొంగలేదు. మనవారు శత్రువులతో చేతులు కలిపిన ఘట్టాలు మనచరిత్రలో సిగ్గుపడాల్సిన ఘట్టాలు. దేశము అపాయములకతీతము కాదు. అపాయములు సదావుంటాయి. కాని ఐక్యత నశించినపుడే అవి భయంకరంగామారుతాయి ప్రజలలో ఐక్యత లేకున్నచో స్వాతంత్ర్యమునకు ముప్పు రాగలదని డా॥ ప్రసాద్ హెచ్చరించారు.

ప్రాంతీయ భాష, మత తత్వాలు దేశములో కలహాలను రేకెత్తించి ఐక్యతకు, స్వాతంత్ర్యమునకు భంగం కలిగిస్తాయి. అందరూ ఒకే అభిప్రాయాన్ని కలిగియున్నట్లు చరిత్రలో మనకెక్కడ గోచరించదు. ముందు కూడ వుండగలదనేది కల్ల. పరస్పరవిరోధాలున్న పక్షానికి ప్రజలందరు జాతీయ సమైక్యతను కోల్పోరాదు అన్ని వేళలందు, అన్ని విషయాలలో జాతీయ దృక్పథమును అలవరచుకున్నచో సాధించలేని విషయమంటూ వుండదు అని డా॥ ప్రసాద్ చెప్పారు.

స్వాతంత్ర్య సమర ఘట్టాలను ప్రస్తావించి హిందువులు, మహమ్మదీయులు, సిక్కులు; క్రైస్తవులు సమైక్యతతో పోరాటంలో పాల్గొన్నందువలనే స్వాతంత్ర్యం సాధ్యమైంది వారంతాకలిసి తుపాకి గుండ్లకు గురి అయి దేశస్వాతంత్ర్యమునకై ప్రాణార్పించిన ఘట్టాలు యెన్నటికీ మరువరానివని, అప్పటి స్వాతంత్ర్యోద్యమం అంతర్జాతీయంగాకూడ పేరు మోసిందని రాష్ట్రపతి అన్నారు.

రాజకీయంగా స్వాతంత్ర్యం లభించినా స్వరాజ్ మాత్రం యింకా పరిపూర్తి కాలేదు. ప్రజల అందరికీ కృషి యెంతైనా అవసరమని ఆయన చెప్పారు.

జిల్లా పరిషత్ పరిశ్రమల స్థాయీ సంఘ సమావేశం

నల్లగొండ, ఏప్రిల్ 14

జిల్లా కలెక్టర్ శ్రీ అల్లియార్ ఖాన్ అధ్యక్షతన జరిగిన నల్లగొండ జిల్లా పరిషత్ పరిశ్రమల స్థాయీ సంఘ సమావేశంలో జిల్లాలోని వివిధ వంశాయతీలకు చెందిన తోళ్ళు, ఘనీ ఆయిల్, వడ్రంగం, కుండలు(ఉత్పత్తి) పరిశ్రమలకు సంబంధించిన సహకార సంస్థలకు రు. 8500 లు మంజూరు చేయబడినవి.

ప్రభుత్వం, హరిజనుల యిండ్ల పథకములక్రింద రూ. 67 వేలు మంజూరు చేసిందని ఆ మొత్తాన్ని జిల్లాలోని బ్లాకులకు సరఫరా చేయటం జరిగిందని దానివల్ల ప్రతి యింటికి సబ్సిడీ క్రింద రూ. 8 వందలు, రూ. 6 వందలు చొప్పున లభించిందన్నారు. ఈ సందర్భంలో ఇండ్ల స్థలాల నిమిత్తము రూ. 47 వేలు కేటాయించబడ్డాయని, ఆయన వివరించారు.

మట్టాపల్లిలో ఉత్పత్తి - శిక్షణ కేంద్రం నిర్వహించుటకు సమావేశములో స్థాయీసంఘం నిర్ణయం తీసుకొన్నది.

సబ్సిడీల ప్రకారం లభించేస్తూ 15 గ్రామీణ వైద్యాలయాలు గ్రాంట్లు సహాయం లభించే మామూలు ఆస్పత్రులు జిల్లాలో వెనకబాటువలనిందని ఇండియన్ మెడిసిన్ ప్రత్యేక అధికారిని కోరటం జరిగిందని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి సమావేశంలో సభికులకు తెలియచేశారు.

సూక్తిసుధాకరము: ఆంధ్ర కవులకు విజ్ఞప్తి

హైద్రాబాద్, ఏప్రిల్ 14

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యుడు శ్రీ పెద్దింటి సత్యనారాయణరావు యిలా ఒక విజ్ఞప్తి ప్రకటన చేస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు మన తెలుగు కవుల సూక్తిసంకలన గ్రంథ మొకటి తయారుచేయించి (7-1-1961) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవతరణ దినోత్సవము నాటికి ప్రకటింప సంకల్పించారు. ఆ సంకలన కార్యనిర్వహణమునకునన్ను నియుక్తుని చేసినారు.

వివిధ వాఙ్మయశాఖలకు చెందిన వివిధ కవుల గ్రంథములనుండి సేకరింపబడు నీ సూక్తులు అకారాది క్రమ ఘటితమైన విషయ భాగము ననుసరించి వింగడింపబడి ఒక్కొక్క విషయము క్రింద ఆయాకవుల కాలక్రమానుసారముగ ఉదాహరింపబడును. అందుచే వీలైనన్ని గొప్ప సూక్తులను సేకరించి ఒక్కొక్క దానిని ప్రత్యేకముగా ఒక్కొక్కకార్డుపైని వ్రాసి వానిక్రింద కుడి ప్రక్కపాటుగా కుండలీకరణములలో అట యేకవిదో యే గ్రంథము యేపుట లేక యే ఆశ్వాసము ఎన్నవ పద్యమునుండి గ్రహింపబడినదో ఆకారసూచన చేయుచు ఆకవి యే శకాబ్దివాడో అదికూడ అక్కడనే సూచించి వీలగుచో సూక్తిపై పంక్తి ఎడమ ప్రక్క అది యేవిషయమునకుచెందునో సూచింపప్రార్థన. సూక్తి విషయమై విజ్ఞుల నిర్వచనమిట్లున్నది:

"అర్థవంతమైన ప్రతిశబ్దము నొక ఉక్తియే, అది యొక ఆధ్యాత్మిక ధర్మమునుగాని లౌకిక నీతినిగాని సత్యసన్నిహితమగు నొక విశిష్ట విషయమునుగాని తత్స్వభావోచితముగా బోధించేది ప్రతిపత్తిని నిర్వచించునెడల నదిసూక్తి" కతిపయ పద ఘటితములు ప్రతిపద సార్థకములు సూక్తి పుష్కళములు నగునట్టి సూక్తులసేకరణయే ప్రకృత ముద్దిష్టమైన పని.

ఉదాహరణ: (శార్దూలపై మండదగిన మాదిరి) సతీధర్మము "పతులకడన యుసికి పతులకు ధర్మువు" 11శ (నన్నయ, భారత ఆది 4.66) సూక్తులు పంపెడువారు 1-7-61 వాటికి నా చిరునామాకు అందజేయ ప్రార్థిస్తును.(విక్రమవిలాస్, తణుకు) మహాకవుల సూక్తులే జాతి వికాసమునకు వెన్నెలజాటలు

"నిండుమనంబు నవ్యనవనీత సమానము ఇంతింతై వటు డింతయై అచట బుట్టిన చిగురాకొమ్మైనవేవ" వంటివి సూక్తులు కాకపోయినను ఇట్టి వానిని గూడ సేరించి అ

హైదరాబాద్ & సికింద్రాబాద్ టైర్ సిండికేట్

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల రిజిస్ట్రేషన్ కార్డులలో దిగువ నంబర్లు గలిగి యుండి ఇంతవరకు టైర్లు స్వీకరించనట్టివారు, హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో గల మా కార్యాలయములో సంప్రదించవచ్చును టైర్లు తీసుకొనే సమయమున వాహనము యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్సు పాలసీలు చూపించవలసి యుండును.

7.00-20 నెంబర్లు 54 నుండి 56
7.50-20 నెంబర్లు 650 నుండి 669
8.25-20 నెంబర్లు 628 నుండి 647 &
నెంబర్లు 1 నుండి 5
9.00-20 నెంబర్లు 96 నుండి 102

25-4-61 సాయంత్రం వరకు టైర్లు యివ్వబడును.

హైదరాబాద్ పాలిటెక్నిక్

కుర్షీద్ జాహి బారాదరి
పాగంట్, హైదరాబాద్ (ఆం. ప్ర.)

టెండర్ నోటీసు

అంబర్‌పేట సమీపమున రామనాథ్‌పూర్ లోని హైదరాబాద్ పాలిటెక్నిక్ భాయవు భవనమునకు విద్యుత్ ఏర్పాట్లుచేయు పనికి లైసెన్సుడ్ కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు 24-4-61 సా॥ 3-0 గం॥ వరకు దిగువ వారికి అందజేయవలెను. టెండర్ షెడ్యూల్ కాపీ మరియు కంట్రాక్టు నిబంధనలు అకౌంటెంట్ హైదరాబాద్ పాలిటెక్నిక్ నుండి రు. 10-20 న. పై. చెల్లించి కార్యాలయపు వేళలలో పొందవచ్చును

(మహమ్మద్ అబ్దుల్ ఖయూంఖాన్)
ప్రిన్సిపాల్.
హైదరాబాద్ పాలిటెక్నిక్.

ఆసిలేటింగ్ పంకాలలో ఇది ఒక్కటే

అంత **తక్కువ ధర**



ఆసిలేటింగ్ 12" ఏ.సీ. టేబిలు పంకా.

రూ. 65 ఎక్సైజు డ్యూటీ, తదితర ప్రాంతీయ పన్నులు అదనము.

కోణములు లేని సొగసుగలదు, అద్భుత కార్యదక్షత, తక్కువ కరెంటు అవ్వడమే ఈ మోడలు యొక్క విశేషములో కొనదగినది.

వాయిదా పద్ధతి విధాన గూడా దొరకును

ఉషా సౌకర్యము పెట్టింది పేరు

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.

JE-61-7EL

ఏజంట్లు:
(1) ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్రయివేట్) లిమిటెడ్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్.
(2) మెసర్స్: నథూలాల్ జి, 67-ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

జంటనగరములలో 4 వ సంయుక్త వారము!

శ్రావ్యమైన పాటలు, సొంపైన నృత్యములతో ప్రేక్షకుల నానందపరచును.

జార్ ప్రొడక్షన్స్:

రేష్మి రుమాల్

తా: షకిల, మనోరంజి, కమల్‌కపూర్, పమ్మి, మారుతి, శివరాజ్, కె. యన్. సింగ్

ప్రభాత్ హైదరాబాద్ — ప్యారడైజ్ (పర్‌కండిషన్డు) సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి
K. A. S. ప్రొడక్షన్స్ సమర్పించు
B. V. N. ప్రొడక్షన్స్ వారి:

పాపాల భైరవుడు (తెలుగు)

మాటలు: పద్మరాజు...పడ్డాది, పాటలు: వరప్రసాదరావు...పాపర్తి... సంగీతం:
నిర్మాతలు:
కె. ఆంజనేయులు, కె. సత్యనారాయణ
తా: అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజి, నంబియార్, పి. ప్ప, గోపాల్, రాజ్‌కుమారి.

ప్రకాష్ మంగల్‌హాట్. — రాహత్ ముషీరాబాద్. — చిత్రా సికింద్రాబాద్.
ఆటలు: 2-45 6-15 మరియు 9-30.
మరియు లక్ష్మి వరంగల్. — శ్రీ వెంకటలక్ష్మి టాకీస్ ఖమ్మం.
తదుపరి మార్పు: ప్రభాత్ - నిజామాబాద్.
—పూర్ణా విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, ఏప్రిల్ 16

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె-వా 7-15 అమరవాణి, 7-30 శ్యామలాదేవి: ఖయాల్ లలిత్, 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్పోంకేలియే" 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము, 3-00 ఎర్రచేప నాటిక, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 దరే దుర్గతి నాశిని రూపకము (హిందీ), 8-00 చిత్రసీమ, 8-30 శ్యామలాదేవి: ఖయాల్ శంకరా, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్య సమారోహ్‌పై వార్తాచిత్రం, 1-15 శ్యామలాదేవి: ఖయాల్ మరువిహాగ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ కమ్యూనిస్టు మహాసభల తీరుతెన్నులు

ఉన్నబలం కూడా ఊడిపోయిందని అభిజ్ఞ వర్గాల భావన

(మా ప్రత్యేక విలేఖరి)
విజయవాడ, ఏప్రిల్ 14

ఈ సభల రభసవల్ల మేలు కన్నా కీడే ఎక్కువైందని కమ్యూనిస్టులు ఆ దోళన చెందుచున్నారు.

విజయవాడలో అఖిల భారత అరవ కమ్యూనిస్టు మహాసభలు ప్రారంభమై వారము రోజులైంది. అఖిల భారతంగా కమ్యూనిస్టుల సంస్థ ఒక సభను ఇక్కడ 1947 లో రైతు మహాసభ జరిపిన తర్వాత మళ్ళీ ఇదే వారికి ప్రథమంగా మరోసారి మహాసభజరపడము. అయితే కమ్యూనిస్టుల అఖిల భారత మహాసభకు 500 పైచిల్లర ప్రతినిధులతో బాటుగా మరికొంతమంది హంగుదార్లు, స్వచ్ఛంద సేవకులు రావడము తప్ప ఇక్కడ ఏ మాత్రము హడావుడి లేదు. కాని హంగామా మాత్రము వెనుకటి కన్నా మించి చేశారు. స్థలము ఇంచుమించు ఆ ప్రాంతములోనే ఐనా ఇప్పుడు కట్టుబాట్లు ఎక్కువగా జరిగినాయి. మనదేశ నాయకులు కరువైనట్లుగా లుముంబా పేరుతో ఒక చిన్న నగరము నిర్మించారు. అంచలవారీగా కోటగోడలు (వాడుకవే అనుకోండి) రెండు కట్టారు. అల్లంత దూరాన ప్రతినిధుల మహాసభ జరిగే హాలు కట్టారు. ప్రతినిధుల మహాసభ జరిగే చోటనే పలహారశాల, చలువ పానీయాలు ఏర్పాటు చేశారు. కొన్ని చలువ గదులను ఏర్పాటు చేశారు. పత్రికల వారికి "విశ్రాంతి" గదిని ఏర్పరచి ఊహాగానాలు చేసుకోమన్నారు ఊరికే. ఎవరి తండ్రి వారు వ్రాసుకోకుండా మధ్యాహ్నము, సాయంత్రము రెండుసార్లుగా విలేఖరులతో ప్రతినిధుల ప్రతినిధి ముచ్చట్లు ఏర్పాటు చేశారు.

ఈసారి విపరీతముగా రష్యానుంచి, రుమేనియానుంచి, ఇటలీనుంచి, బల్గేరియానుంచి మరికొన్ని ఎర్ర దేశాల నుంచి సౌహార్ద ప్రతినిధులు ఇక్కడి సభకు వచ్చారు. ప్రభుత్వము వారికి దాని ధర్మాన్ని అనుసరించి ఆతిథ్యం ఇస్తున్నది విజయవాడలో గల తన చిన్న అతిథి గృహంలోనే. మరికొందరికి కొన్నిచోట్లు ఏర్పాటు చేశారు

అవ్యోన సంఘం వారు.

అనుకోకుండా ఇటీవల అల్లూరి సత్యనారాయణరాజు కూడ అతిథి గృహములోనే మకాం పెట్టారు ఒక రాత్రి ఆయన విదేశీ అతిథులను పరిచయం చేసుకుని పూలమాలలు వేశారు.

ఆవ్యోన సంఘము వారు అన్ని ఏర్పాట్లూ అనుకున్న ప్రకారము చక్కగా చేశారు. మితవాదులను కొంతమంది అతివాదులను మరికొంత మంది తమ తమ నివాసాలలో ఆదరించి మీటింగు సమయానికి కార్లలో దించుతున్నారు. ఆవ్యోన సంఘం ఆశించినట్లు లక్షలాది జనము ప్రతినిధులను చూడటానికి విస్తారనుకుని ఒక వస్తుప్రదర్శనశాల (వస్తువులు ఆట్టేలేవు పండ్లరసాలు, ప్రణాళికా ప్రచారశాలలో తప్ప) మరో చోట వినోద ప్రదర్శనశాల ఏర్పాటు చేసింది అయితే ఇంతవరకూ జనము లక్షలాది కాదుగాని వేలాది కూడా రాలేదు అది ఆశాభంగమే అనాలి అయితే బహిరంగ సభవాడు వస్తారేమో వేచి చూడాలి మరి

ఏది ఏమైనా కమ్యూనిస్టులు సమావేశాలు నడపడములో కాంగ్రెస్ వారులను మరిపించారు. కాంగ్రెసులో ఏదో రెండు వర్గాలుండటము వింటున్నాము గాని కమ్యూనిస్టులలో మూడు వర్గాలు నాలుగు వర్గాలున్నవని ప్రజలకు దగ్గరగా తెలిసింది. విజయవాడ పత్రికలు ఆహారం బాగా దొరికిందిఅని సర్వోదయ సభలకన్నా కూడా (స్టీమర్లను పతాక శీర్షికలను) వాడివేస్తున్నాయి. మద్రాసు పత్రికలు మేం తక్కువ తిన్నామా అని అంటున్నాయి. వార్తలు సృష్టించి, విమర్శలను లేవుతున్నాయి.

అసలు కమ్యూనిస్టులు మావో పుణ్యమా అని చైనా-భారత సరిహద్దు వివాదములో దెబ్బ తినిపోయారు. కేరళ ప్రభుత్వము కమ్యూనిస్టులచే జారిపోయింది. ఈ సభలు చూద్దామా రభస రచ్చకెక్కింది దీని వల్ల కమ్యూనిస్టులకు ఉన్న కాస్త పలుకుబడి ఊడిపోయిందంటున్నారు. అయితే దాన్ని వారు ఎన్నికలదే టంతవరకూ ఒప్పుకోరు.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 3-45 డి. కె పట్టమ్మాళ్, 9-30 ప్రసార సమాప్తి

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీత్ అరియకుడి రామానుజ అయ్యంగార్, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 టి.బృంద, టి.ముక్త, 8-00 హైదరాబాద్ ఎ వలె. 9-15 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్. 9-30 హైద్రాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" సంస్కృతకార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే). 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కె. శ్రీనివాసులు: వీణ. 1-00 డి.వి. పలూస్కర్, 1-30 టి. సూర్యకుమారి, ఆర్. సరోజిని, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-00 ఎర్రచేప నాటిక (హైదరాబాదునుండి రిలే), 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి 7-45 లలిత సంగీతం: బూర్గుల రామమూర్తి 8-00 ఎస్. గోపాలరత్నం, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: బూర్గుల రామమూర్తి, 9-30 ప్రస్తుత విషయాలు (ఢిల్లీ నుండి రిలే), 9-45 జాతీయవాద్యం (రికార్డు), పన్నాలాల్ ఘోష్, 10-00 కె. శ్రీనివాసులు: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

తాష్కెంట్ ప్రపంచ పత్తి వృత్తిదారుల సభ

తాష్కెంట్, ఏప్రిల్ 14

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ఇటీవల ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌లో పత్తిసాగును గూర్చి ఒక అంతర్జాతీయ గోష్ఠి ప్రారంభమయింది.

ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఇరాన్, భారతదేశం-యీ దేశాల పత్తివృత్తి ప్రవీణులు, విశాల ప్రాంతాలలోపత్తి పంటలో ఎక్కువలాభాలు పొందించడములో సోవియట్ దేశ అనుభవాన్ని ఆరుమాసాలు పరిశీలిస్తారు పత్తిసాగు పద్ధతులవల్ల కలిగిన విజయాల గూర్చి అతిథులకు ఉపన్యాసాలివ్వబడ్డాయి

విదేశీ నిపుణులు ఉజ్బెకిస్తాన్‌లోని శాస్త్రవిజ్ఞాన లేబొరేటరీలు, ప్రయోగ కేంద్రాలు, సహకార క్షేత్రాలు ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలుసందర్శించారు.

జగజీవన పబ్లికేషన్సు కొత్త సంపాదకవర్గం

హైద్రాబాద్, ఏప్రిల్ 13

జగజీవన పబ్లికేషన్స్ కమిటీ కార్యవర్గం నిన్న శ్రీ శంకరదేవ్ వేదాలంకార్ ఎం.పి; అధ్యక్షతనసమావేశమై సంస్థ పాలకవర్గానికి యీ క్రిందివారిని ఎన్నుకొన్నది. సంపాదకవర్గ అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు సి. ఐ. ఆంధ్రూస్, జి.వేదాంతరావు, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు యం. జె. త్యాగరాజ్, ఎస్. పి. దాస్‌లు ఎన్నికైనారు.

జగజీవన వారపత్రికను క్రమంగా ప్రచురించుటకు వచ్చేనెల మొదటివారములో టాగూర్ శతాబ్ద్యుత్సవసందర్భంగా ప్రత్యేకసంచిక (సావనీర్)ను తెలుగులో విడుదల చేయుటకు కార్యవర్గం నిశ్చయించింది.

ఎల్లారెడ్డి గ్రామంలో అంబర్ చర్ఖా కేంద్రం

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 14

నాగిరెడ్డిపేట తాలూకా ఎల్లారెడ్డి గ్రామమందు గ్రామ పంచాయతి ఆధ్వర్యమున యీనెల 2 వ తేదీన శ్రీ వెంకటరామరెడ్డి ఎం. ఎల్. ఏ అధ్యక్షతన అంబర్ చర్ఖా కేంద్రం ప్రారంభించబడినది. ఈ సంఘము నెలకొల్పుటకు శ్రీ మాణిక్యరెడ్డి (సర్ పంచ్) శ్రీ వెంకటరాంరెడ్డి మాలి పటేల్ శ్రీ కె. రాంరెడ్డి (పంచాయతీ సభ్యుడు) కృషి చేశారు.

నగరంగా వార్తలు

మాజీసైనికుల డిశ్చార్జిసర్టిఫికెట్లు

జంట నగరాలతోసహా హైదరాబాదు జిల్లాలో నివసిస్తున్న కొంత మంది మాజీసైనికుల డిశ్చార్జి సర్టిఫికెట్లు ఆయారికార్డుల కార్యాలయాల నుండి జిల్లా సైనిక, నావిక, వైమానికుల బోర్డుకు అందాయి. ఇంతవరకు వాటిని తీసుకొని మాజీసైనికులు, ఆఫీసు పనిచేసే వేళల్లో బోర్డు కార్యదర్శి మేజర్ మీర్జా ఆబిద్‌ను సైఫాబాదులో కలుసుకుని తీసుకొనవలసిందిగా తెలియజేయడమయింది.

లలిత కళాసమితి

లలితకళాసమితి అను పేరిట యీ నెల 8వ యువకళాకారులచే ఒక సంఘము నెలకొల్పబడినది. సంస్థ నిర్వహణకు డైరెక్టరు కోశాధికారి ముగ్గురు కార్యదర్శులతో ఒక కార్యాచరిక కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది.

ఉత్సాహముగల కళాకారులకు అవకాశములు కల్పించుట, తెరమరుగున ఉన్న స్థానిక ప్రతిభను అభివృద్ధికి తెచ్చుట అవసర పరికరములలో స్వయము సమృద్ధిని సంఘ సభ్యులలో సంపూర్ణ సమైక్యతను సాధించుట దీని ఆశయములు.

జూనియర్ వాలీబాల్ శిక్షణ శిబిరం

జూనియర్ వాలీబాల్ శిక్షణ శిబిరం వచ్చేనెల 2వ తేదీనుంచి నిర్వహించుటకు హైద్రాబాదు స్పోర్టల్ వాలీబాల్ అసోసియేషన్ నిశ్చయించింది. శిబిరంలో చేరేవారి దగ్గర ప్రవేశమునకు తర్ఫీదుకు రుసుములు వసూలు చేయబడవని అసోసియేషన్ తన నిర్ణయములో పేర్కొన్నది.

ఫుట్‌పాత్ వ్యాపారులపై పోలీసు దాడి

నగరములో రోడ్లు ప్రక్కవున్న ఫుట్‌పాత్‌ల (మార్జిన్లు) మీద బండ్లు యింకా తదితరాలు అనుకొని ట్రాఫిక్‌కు (మనుష్యుల రాకపోకలకు) అంతరాయము కలిగే విధముగా వ్యాపారం సాగించేవారిమీద సుల్తాన్‌బజార్ పోలీసు సిబ్బంది నిన్న దాడిచేసింది. ట్రాఫిక్‌కు అవరోధము కల్పిస్తున్నారనే కారణాన ఆ వ్యాపారులలో 22 మంది మీద పోలీసులు ఉద్యోగులు కేసులు పెట్టారు.

నవభారత వాచనాలయ నూతన కార్యవర్గం

నవభారత వాచనాలయ సభ్యుల వార్షిక సమావేశం యీనెల 9న జరిగినది. సమావేశంలో 1961-62 సంవత్సరానికి బడ్జెట్ రూ- 2,425లు ఆమోదించబడినది. అనంతరం నూతన పాలక వర్గానికి జరిగిన ఎన్నికలలో యీక్రిందివారు ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ దత్తకుమార్, ఉపాధ్యక్షులు శ్రీ కె. రవీంద్రనాథ్, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు పి. బాబూరావు, పి. లక్ష్మీనారాయణ్‌లు.

గ్రీవెన్సెస్ కమిటీ యేర్పాటు

మంగల్‌హాట్, సికింద్రాబాద్ పేట, ఆగాపురా ప్రాంతాలకు సంబంధించిన వారు యీనెల 10న శ్రీ చంద్రభాను యాదవ్ అధ్యక్షతన గ్రీవెన్సెస్ కమిటీని యేర్పాటు చేసుకొన్నారు. దీనికి శ్రీశ్యామసుందర్ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైనారు. 7 గురు సభ్యులుగల కార్యవర్గం నియమించబడినది. ఈ కమిటీ ఆ ప్రాంతాలకు చెందిన పౌరులకు సాంఘిక, విద్యా విషయములందు సౌకర్యాలను కల్పించటమే ధ్యేయంగా పెట్టుకొన్నది. ఇది అన్ని రాజకీయ వ్యవహారాలకు దూరంగా వుంటుంది.

హిందీ అభిమానుల సమావేశం

వచ్చే విద్యా సంవత్సరములో హైదరాబాదు ఆర్ట్సు కళాశాలలో బోధనా భాషగా హిందీని ప్రవేశపెడుతున్న కారణాన కళాశాల పాలకవర్గం విద్యార్థికుల సలహాలను స్వీకరించ నిశ్చయించిందని తెలుస్తున్నది.

ఈ సందర్భములో యీ నెల 15వ తేదీ సాయంత్రము సుల్తాన్‌బజార్ లోని ప్రేం బాగ్ లో (రాయల్ టాకీసు సమీపములో) రాజా పన్నాలాల్ పిట్టీ అధ్యక్షతన ఒక సమావేశాన్ని హిందీ మహా విద్యాలయ సమితి యేర్పాటు చేసింది.

మే 1న బెంగల్ సమితి అధ్యక్షునిఎన్నికకు తేదీనిర్ణయం

(మా. వి.)
ఆర్మూరు, ఏప్రిల్ 14

ఆర్మూరుతాలూకాలోని బెంగల్ బ్లాక్ సమితి కోఆప్షన్ ఏప్రిల్ 21న అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక మే 1న జరుగగలదని జిల్లా పరిషత్తు కార్యాలయము ప్రకటించినది.

లాంబ్రెట్టా!



రివర్స్‌గేర్‌తో "F L I" 175 సి.సి.- వీలర్ ఛాసిస్
గరిష్ఠ పవర్: 7 B H P: 4,750 R. P. M.
గరిష్ఠ స్పీడ్: గంటకు 62 కిలోమీటర్లు (గంటకు 38 మైళ్ళు)
ఫ్యూయెల్ కన్‌సంప్షన్: 28.5 కిలోమీటర్లు P L T. (గ్యాలన్‌కు 60 మైళ్లు) టాంక్ శక్తి: 11.5 L T. (2½ గ్యాలన్లు)

ఆటో రిక్షాలు మరియు రవాణాకు పనికి వచ్చు చిన్న కార్గోలకు బాగా తగియున్నది.
రు. 400-00 చెల్లించి ఆర్డర్లు రిజిస్టర్ చేయించు కోవలెను.
6 నుండి 9 మాసములలోపున (సుమారుగా) డెలివరీ వుండును.

ఇండియన్ కమర్షియల్ కంపెనీ
ప్రయివేట్ లిమిటెడ్.
గిన్‌వాలా బిల్డింగ్ (పూర్వము బాంబే సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్ ఉన్న ప్రదేశము) మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్.
వర్క్‌షాప్ ఫోన్: 74774. బ్రాంచి మేనేజర్: 78774.
(Saba)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

సీలువేయబడిన టెండర్లు రిజిస్టరు అయిన కంట్రాక్టర్లు గాని లేక పెద్ద ఫర్మ్‌ల నుండి దిగువ నుదాహరించిన పనులకొరకు తీసుకొనబడును.

వ నెం.	పని పేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు	ఫారముల ఖరీదు	టెండర్ ఫారములు అమ్మే చివరి తేదీ	పని పూర్తి చేయు కాలము
1.	కరీంనగర్ జిల్లా, రాయపట్నం, ధర్మపురి రోడుపై కైను 61.81 మరియు కైను 129.88 లో బ్రిడ్జిని నిర్మాణము చేయుట.	రు. 1,03645/-	లం॥సం	రు. 2592/-	రు. రు. వ.పై 21-42	12	12 మాసములు
2.	,, ,, కైను 211 30.	రు. 1,16,850/-	లం॥సం	రు. 2922/-	రు. న పై. 22.44	12	12 మాసములు

1. టెండర్లు తే॥ 5-5-61 మధ్యాహ్నము 3-00 గంటల వరకు తీసుకోబడి ఆదేదినము గం॥ 3-30 లకు తెరువబడును.
2. టెండర్లు దస్తావేజు ఫారములు వగైరాలు తే. 28-4-61 నుండి 4-5-61 వరకు ఆఫీసు పనిచేయు కాలములలో (సెలవుదినములు మినహా) పొందవచ్చును. ఇట్టి పైకము ట్రెజరీ లేక బ్యాంక్ చాలాను ద్వారా దాఖల్ చేయవలెను. ఇట్టి సొమ్ము వాపసు ఇవ్వబడదు.
3. ఇన్‌కమ్‌ట్యాక్సు, సేల్సుట్యాక్సు సర్టిఫికెటు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండర్లు దాఖలు చేయనచ్చును.
4. ఎం. డి. యస్. యస్. మరియు హైవేమ్యానువల్, ఇండియన్ స్టాండర్డుకోడ్ ఆఫ్ ప్రాక్టీస్ ననుసరించి పని పూర్తిచేయవలెను.
5. టెండర్లు దాఖలుచేయు ఫర్మ్‌లు తమకు పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలు చేయవలయును.
6. పోస్టుద్వారా టెండరుఫారములు తెప్పించుకొనదలచినవారు పోస్టలు చార్జీలు దరఖాస్తువెంట ముందుగానే పంపవలయును సకాలములో టెండరుఫారములు ఏ కారణమువలననైనను చేరనియెడల ఇట్టిబాధ్యత డిపార్టుమెంటుపై వుండదు.

సం॥ పి. చందర్ రావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్ హన్మకొండ.

4 వ సంయుక్త వారము!

లలితకళానికేతన్

భక్త జయదేవ

భక్త జయదేవ

తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, సి. ఎస్. ఆర్, సంధ్య తదితరులు.

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్ — రామా వరంగల్
ఆటలు: 2-30, 6-0, 9-30. — ఆటలు: 3-00, 6-15, 9-30.
(Trupix) —విజయ విడుదల

నేటి రాత్రి — నేటి రాత్రి
ప్రేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి.

కళాదర్పణ్స్: **రిక్షావాల**

తా: జానీవాకర్, ఆనిఆగువా, రాధాకిషన్, కుల్‌దీప్, జగ్‌దేవ్, మినోముంతాజ్.
దర్శకత్వం: శంకర్ మెహత. — సంగీతం: ఎస్. దత్తా.

అశోక్ హైద్రాబాద్. — మనోహర్ సికింద్రాబాద్.
ఆటలు: 9-30, 6-30 మరియు 9-30.
(TRUPIX) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

బాన్స్‌వాడ సమితి అధ్యక్షునిపై సంతకాల ఉద్యమం

(మా. వి.)

నిజామాబాదు ఏప్రిల్ 14

బాన్స్‌వాడ తాలూకా పంచాయతీ సమితి అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానానికి సంతకాల ఉద్యమం చాలా జోరుగా సాగుతున్నదని తెలియుచున్నది. ఈ అవిశ్వాస తీర్మాన పత్రముపై దాదాపు 18 సంతకములు యింతవరకు సేకరించబడినవట.

నిజామాబాదులో అక్రమాయి

నిజామాబాదు పట్టణములో 1వ మే నుండి అక్రమాయిపన్ను అమలులోనికి రాగలదని పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎ. కిషన్‌దాస్ తెలియచేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన వాయిదా

శ్రీమతి ఇందిరాగాంధి ఏప్రిల్ మూడవవారములో తన నిజామాబాదు పర్యటన వాయిదావేసి జూన్ మూడవవారంలో రాగలరని పురపాలక సంఘ అధ్యక్షులు తెలియచేశారు.

ఆర్మూరు మేజరు పంచాయతీ ఎన్నికలు

ఆర్మూరు మేజర్‌పంచాయతీ ఎన్నికలు 9 సంవత్సరములు నుండి జరగలేదు, ఈ సంవత్సరము మే వాల్గవ వారంలో ఎన్నికలు జరుగగలవని తెలియుచున్నది.

నిలువైన ఆస్తుల

అమ్మకము

పారిశ్రామికులకు, తదితరులకు స్వర్ణావకాశము.

1. అబిమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో:

(ఎ) ఇల్లు మరియు 10000చ గజములు విలువ సుమారు ఒకలక్ష వుంటుంది.

(బి) ఒక బంగ్లా మరియు 10000చ. గజములువి లువసుమారు 1,25,000.

2. హిమాయత్ నగర్, లిబర్టీ రోడ్‌లో నెలకు రు. 550/-కిరాయి వచ్చే ఒక బంగ్లా వైశాల్యము 1000 చ.గ. విలువ రు.90,000/-. ఇ. అలిడ్స్‌వద్దగల బంగ్లా మరియు స్థలము.

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్

8-6-111/7. హిమాయత్ నగర్ లిబర్టీరోడ్, హైద్రాబాద్-దక్కన్

(Bahar)

వేలం అమ్మకం

మదీనా ఆక్షన్ హాలులో 16-4-61 న ఉపయోగకరమైన రంగూన్ మరియు దేశీయ టేక్ వుడ్ దూలములు దేవిడిల యొక్క పెద్ద కొయ్య దూలములు, ఛాఫ్స్ గ్యానల్స్ కమ్ములు 24×18" ×12" 23×7"×6", 17×12" ×6", 15×12", 8", 12×6" ×2", 12×4" ×2" 6,2×5" ×2" సైజులలో మరియు అందమైన ఫర్నిచర్ మంచాలు సోఫా సెట్లు, అలమరాలు, తలుపులు, కిటికీలు, పైకిళ్ళు మున్నగు వస్తువులుగలవు

మహమ్మద్ మహబూబ్

గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్

ప్రొప్రయిటర్, మదీనా ఆక్షన్ హాల్.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నంద్యాలలో 11వ తేది వాటర్ వర్క్సుకు ప్రారంభోత్సవం జరిపారు. ఒకవీధి నల్లానుండి ఆయన నీరువిడుస్తున్న దృశ్యం

మీర్‌ఖాన్‌పేట పాఠశాల భవన ప్రారంభోత్సవం

జిల్లా పరిషత్ అధ్యక్షునిచే

హైద్రాబాదు, ఏప్రిల్ 14

ఇబ్రహింపట్నం రోడ్డు, 12 మైళ్ళ దూరంలో వున్న మీర్‌ఖాన్‌పేట గ్రామంలో గ్రామస్తులు నిర్మించిన పాఠశాల (రెండుగదుల) భవనమునకు జిల్లాపరిషత్ అధ్యక్షులు డా. ఎం.ఎస్. లక్ష్మీనరస్యయ్య ఎం. ఎల్. ఏ. ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన సభలో డా॥ లక్ష్మీనరస్యయ్య పాఠశాల భవన నిర్మాణం విషయంలో గ్రామస్తులు చూపిన శ్రద్ధాసక్తులను పేర్కొని వారిని అభినందించారు.

ఇబ్రహింపట్నం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. అనంతరెడ్డి, మీర్‌ఖాన్‌పేట గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ వెంకటరాజారెడ్డి ప్రసంగించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుని అధ్యక్షతన సాయంత్రం ఇబ్రహింపట్నంలో ఆల్ స్కూల్స్‌డే (అన్ని పాఠశాలల దినోత్సవం) జరుపబడినది. ఇబ్రహింపట్నం పంచాయతీ సమితి అధ్యక్షులు విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

బొంబాయి మేయర్‌గా శ్రీ వర్లీకర్ ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 14

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. బి. వర్లీకర్ తనతో పోటీచేసిన సంయుక్త మహారాష్ట్ర సమితి అభ్యర్థి శ్రీ ఆర్. ఎల్. బెలోస్‌ను 69-35 ఓట్ల తేడాతో ఓడించి బొంబాయిమేయర్‌గా ఎన్నికయినారు. గత సోమవారమే మేయర్ ఎన్నికజరుగవలసియుండింది కాని నాడు సభలో ఇంగ్లీషు భాషా ఉపయోగ విషయమై గల్లంతుకాగా సభ నిన్నటికి వాయిదా వేయబడియుండెను. 131 మంది సభ్యులలో నిన్నటిమేయర్ ఎన్నికకై 128మంది హాజరయ్యారు. హాజరయిన వారిలో 23 గురు ఓటు చేయలేదు. ఒకరు బ్యాలెట్ పేపరు తీసుకుని కూడ ఓటు చేయలేదు.

మాస్కో విశ్వ విద్యాలయంచే రాయబారి శ్రీ మీనన్‌కు డాక్టరేట్ పట్టం

మాస్కో, ఏప్రిల్ 14

మాస్కోలోని భారత రాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్‌కు, సిలోన్ రాయబారి శ్రీ గుణపాల పి. మలాలసేకెరాకు మాస్కో విశ్వవిద్యాలయము డాక్టరేటు గౌరవ పట్టాలనిచ్చి గౌరవించిందని సోవియటు వార్తా సంస్థ టాస్ నిన్న ప్రకటించినది. భారత రాయబారికి డాక్టర్ ఆఫ్ హిస్టరీ పట్టము, సిలోన్ రాయబారికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టము మొన్న అందించబడినవి.

శ్రీ అజయఘోష్ తీర్మానమే నెగ్గిందట

లుముంబానగర్, ఏప్రిల్ 14

పెక్కు సవరణల నంగీకరిస్తూ ఎట్టకేలకు అత్యధిక మెజారిటీతో ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ నివేదికను నిన్న రాత్రి కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు అమోదించింది.

తీర్మాన మామోదింపబడిన విదప ఒక పార్టీ సభ్యుడు విలేకరులతో ముచ్చటిస్తూ సవరణలన్నీ నివేదికను బలపరచేవనని చెప్పారు.

...—

చదువుపై దృష్టిని కేంద్రీకరించాలి

విద్యార్థులకు నల్గొండ జిల్లా పరిషత్ అధ్యక్షుని సలహా

నల్లగొండ, ఏప్రిల్ 14

వనపర్తి మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవానికి నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షతవహిస్తూ చదువు మీద దృష్టిని కేంద్రీకరించాలని, మంచి కట్టుబాట్లను అరవర్చుకొని కీర్తి ప్రతిష్ఠలను తెచ్చుకోవాలని విద్యార్థులకు సలహా యిచ్చారు. విద్యార్థుల ప్రగతికి క్రమ శిక్షణ దోహదకారి కాగలదని ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ అల్లయార్ ఖాన్ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులచే, వార్షికోత్సవంలో మాక్ పార్లమెంట్ నిర్వహించబడింది. పారులచే రూ. 16 వేలు ఖర్చుతో నిర్మించబడ్డ ఆరుబయలు (రంగస్థలాన్ని) నాటకశాలను జిల్లా కలెక్టర్ తిలకించారు.

నేటిరాత్రి నేటిరాత్రి

అపూర్వ ప్రశంసా పరంపరలు అందుకొంటున్న చిత్రం

ఈ సంవత్సరం రాష్ట్రపతిచే బంగారు పతకం పొందిన

ఎల్. బి. ఫిల్మ్స్:

అనూరాధ

రేపు ఉ॥ 10-0 గం. ప్రత్యేక ప్రదర్శనము.

ఆంధ్రప్రదేశ్ గర్వించదగిన పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్

జమరుద్ మహల్

హైద్రాబాద్.

ఆటలు: 1-00, 4-00, 9-30 గం.

ప్రవేశ రేట్ల వివరములు:- 2-50, 2-0[illegible], 1-30, 0-74.

హాస్టల్ వారగనులకు ప్రతిరోజు ఉ॥ 1[illegible]-00 గం. నుండి 1-00 వరకు అడ్వాన్సు బుకింగ్.

స్త్రీలకు అన్ని తరగతులలోను ప్రవేశము కలదు.

గమనిక:- ఎయిర్ కండిషనింగ్ యంత్రములు పని తగ్గుతేయు వరకు సా॥ 6-30 ఆట వుండదు.

కాంప్లిమెంటరీలు రద్దు.

—అన్నపూర్ణ విడుదల.

(Trupix)

అమ్మకమునకు

శ్రీమతి కె. వి. వెంకట రమణమ్మగారికి పాత మలక్‌పేటలోని కుతుబ్ షాహి మసీదుకు ఆనుకొని యున్నట్టి 600 చ. గ స్థలము 2 ప్లాట్లు నెం. 11 మరియు 20 గ వాటిని అమ్ముటకు నిశ్చయించుకొన్నారు.

కావలసినవారు ఈ దిగువ అడ్రసుతో సంప్రదించగలరు:

డా॥ కె. వెంకటనర్సయ్య, ఎం. డి.

హోమియోపతి ఫిజిషియన్, గురిపేట్, కోలార్ (మైసూర్ స్టేట్)

[Bahar]

నేడు

3-30, 6-30 & 9-30.

కొలంబియా పిక్చర్స్

NEVER TAKE CANDY From a STRANGER

టివోలి

సికింద్రాబాద్.

[Screen]

ఆంధ్రప్రదేశ్

ఇన్స్పెక్ట్రెస్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్, కార్యాలయము, హైద్రాబాదు.

ప్రకటన

తెలంగాణ ప్రాంతీయ స్త్రీ అభ్యర్థినులనుండి దిగువ వ్రాయబడిన ట్రైయినింగు కోర్సులకై వినతి పత్రములు కోరబడుచున్నవి.

ఇన్స్పెక్ట్రెస్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్ కార్యాలయానికి తేది 29-4-61 సాయంత్రము 5-00 గం॥ కు లోపుగా చేరునట్లుగా వినతి పత్రములు పంపవలయును. తదనంతరము పంపినవి తీసుకొనబడవు.

ట్రైయినింగ్ యొక్క కాలపరిమితి, నెలొక్కంటికి వ్యవధి స్టయిపెండు, విద్యార్హతలు, వయస్సు మొదలగునవి ఆయా ట్రైయినింగు కోర్సులకు దిగువ నివ్వబడినవి. వినతి పత్రములవెంబడి ముల్కి మరియు యోగ్యతా పత్రముల కాపీలు పెట్టి పంపవలయును.

1. వయోజన స్త్రీలకై ప్రత్యేక ట్రైయినింగ్

ఈ ట్రైయినింగు తెలుగు మరియు ఉర్దూ భాషలలో జరుగును. కాలపరిమితి మూడు సం॥ లు నెలొక్కంటికి స్టయిపెండు రూ॥ లు 3/- పాత నాల్గు, ఐదు, ఆరు తరగతులుగాని వానికి సరియగు క్రొత్త తరగతులుగాని చదివి యుండవలయును. వయస్సు సం॥లు 18 నుండి సం॥లు 35 వరకుండవలయును.

2 సెకండరీ గ్రేడు బేసిక్ ట్రైయినింగ్

ఈట్రైనింగ్ తెలుగుమరియుఉర్దూభాషలలో జరుగును కాలపరిమితి రెండు సం॥లు. నెలొక్కంటికి స్టయిపెండు రూ॥ లు 35/- హెచ్. ఎస్. సి. గాని, ఎస్.ఎస్.ఎల్.సి. గాని లేక తత్సమాన విద్యార్హతలుగాని యుండవలయును. ఈ యోగ్యతలుగల అభ్యర్థినులు కావలసిన సంఖ్యలో లేని పక్షాన హిందీ భూషణ్, తెలుగు విశారద, మున్షి, యోగ్యత గల వారికి అవకాశము యివ్వబడును. వయస్సు 15 సం॥ నుండి 25 సం॥ వరకు వుండవలెను.

3. హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు బేసిక్ ట్రైయినింగ్

ఈ ట్రైయినింగ్ తెలుగు భాషలో మాత్రమే జరుగును. కాలపరిమితి రెండు సంవత్సరములు. నెలొక్కంటికి స్టయిపెండు రూ॥ లు 30/- క్రొత్త 8 వ తరగతిగాని, పాత 7 వ తరగతిగాని చదివియుండవలయును. వయస్సు సం॥ లు 15 నుండి సం॥ 25 వరకుండవలయును.

పై ట్రైయినింగుల కన్నింటికి ఇంటర్వ్యూ మహబూబియా బాలికోన్నత పాఠశాలయందు దిగువ తెలిపిన తేదీలలో ఉదయము 10-00 గంటలకు జరుగును. ఇంటర్వ్యూకుగాను ప్రత్యేక పిలుపులు వుండవు. ఆయా తేదీలందు అభ్యర్థినులు తమ స్వంత డబ్బుతో అసలు ముల్కి మరియు యోగ్యతా పత్రములు తీసుకొని హాజరు గావలయును.

తేది 27-5-61 న సెలెక్టు అయిన అభ్యర్థినులపేర్లు ఇన్స్పెక్ట్రెస్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్ కార్యాలయపు నోటీసు బోర్డుపై ప్రకటింపబడును. ఆ తర్వాత విషయాలు ఆఫీసునుండి తెలిసికొన వచ్చును.

ఇంటర్వ్యూ దినాంకములు

1. వయోజనస్త్రీలకై ప్రత్యేక ట్రైయినింగ్ తెలుగు, ఉర్దూ 10-5-1961
2. సెకండరీ గ్రేడు బేసిక్ ట్రైయినింగ్ ఉర్దూ ... 11-5-1961
3. " " " " తెలుగు ... 12-5-1961
4. హయ్యరు ఎలిమెంటరీ గ్రేడు బేసిక్ ట్రైయినింగ్ తెలుగు మాత్రమే } 13-5-1961

ఇన్స్పెక్ట్రెస్.

అనార్కలీయొక్క నిజమైన చరిత్రకు సంబంధించిన 3 రీల్స్ నేటినుండి చూపించబడుచున్నవి:

అనార్కలీ సజీవ సమాధిగురించిన విషయము రూఢిచేయు చిహ్నములు లాహోర్‌లోని గోరీవల్ల బయలుపడినది ఈగోరీ ఆగ్రాలో లేదు.

అనార్కలీ లాహోర్ సమీపమునగల ఒక పల్లెలో నివసించుచుండెడిది అక్బర్ మరణానంతరము మొగల్ సామ్రాజ్య సింహాసనమునధిష్ఠించిన జహాంగీర్ ఆమె చరిత్రగురించి తెలుసుకొనుటకై లాహోర్ పట్టణమునకు వెళ్ళిన విషయము.

ఈపూర్తి చరిత్ర సుమారు 3000 అడుగులలో తీయబడి ప్రస్తుతము ప్రదర్శించుచున్న మొగల్ ఎ ఆజం చిత్రముతోకల్సి ఆకర్షణీయముగా ప్రదర్శించబడుచున్నది.

వె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైద్రాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥ మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో నడుచుచున్నది.

—మెజిస్టిక్ విడుదల.

(Bahar)

మీ వస్త్రమునకు అధిక ధరలు చెల్లించవద్దు

మీరు డబ్బు చెల్లించేముందు స్టాంపు వేయబడిన ధరను చూడండి!

ఎంపికైన వస్త్రాలకు ముద్రవేయబడిన చిల్లర ధరలు

మిల్లు పేరు	వస్త్రాల వివరము	వర్గం	గ్రేడ్ నెం.	కొలతలు అం.	గ.	చిల్లర ధర రు. న.పై.
ఒరిస్సా టెక్స్‌టైల్ మిల్స్ లిమిటెడ్ కటక్.	గ్రే షీటింగ్	కోరస్	S 85 జడ్ ఖండ్	55	—	0.78 గజం
ఇందూర్ మాల్వా యునైటెడ్ మిల్స్ ఇందూర్.	డైడ్ డిల్	,,	525/526/SR	28	—	1.20 ,,
రాజ్‌కోట్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ రాజ్‌కోట్.	చద్దార్	,,	1581	47"	5½	6.87 పీస్
సెంట్రల్ కాటన్ మిల్స్ కలకత్తా.	బ్లీచ్డ్ చీరె	,,	సుందరి	57/38	8½	6.75 ,,
జంత్రి రంజిత్ సింగ్‌జీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్, షోలాపూర్.	గ్రే కాల్డ్‌లాంగ్ క్లాత్	లోవర్ మీడియం	800000	48	—	1.01 గజం
లక్ష్మీరతన్ కాటన్ మిల్స్, కాన్‌పూర్.	గ్రే ధోతి	,,	షహన్‌షా	44	10	8.19 జత
బినోద్ మిల్స్ ఉజ్జయిన్.	గ్రే షర్టింగ్	,,	DB-6	29	—	0.78 గజం
జియాజీరావు కాటన్‌మిల్స్ లిమిటెడ్. గ్వాలియర్.	గ్రే చీరె	,,	00773/5816	88½	16½	11.88 జత
మహారాణామిల్స్ పోర్‌బందర్.	డైడ్ పాప్లిన్	,,	85112	85	—	0.92 గజం
ది ఫోనిక్స్‌మిల్స్ లిమిటెడ్ బొంబాయి	మెర్సిడైడ్ బ్లీచ్డ్ పాప్లిన్	హయ్యర్ మీడియం	8669	80	—	1.43 ,,
రూబి మిల్స్ లిమిటెడ్. బొంబాయి.	బ్లీచ్డ్ కాల్డ్ లాంగ్ క్లాత్	,,	1295	48	—	1.44 ,,
ది వెస్టర్న్ ఇండియన్ కాటన్స్ లిమిటెడ్. పప్పిన్‌సారి.	బ్లీచ్డ్ షర్టింగ్	,,	208	29	—	0.74 ,,
కలోల్ మిల్స్ (ప్రయివేట్) లిమిటెడ్ కలోల్.	గ్రే కాల్డ్ ధోతి	,,	43006	48	10	10.04 జత
కేశవ్ మిల్స్, పేట్లాడ్.	బ్లీచ్డ్ చీరె	,,	430884	48	4½	8.92 పీస్
పటేల్ మిల్స్ అహమదాబాద్.	డైడ్ వాయిల్	ఫైన్	4807	44	—	0.89 గజం
ఆశర్వా మిల్స్ అహమదాబాద్.	మెర్సిడైడ్ లాన్	,,	82910	29	—	1.22 ,,
అహమదాబాద్ కాటన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని, అహమదాబాద్.	గ్రే కాల్డ్ చీరె	,,	45108/45109	45	10	18.49 జత
రాయ్‌పూర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, అహమదాబాద్.	బ్లీచ్డ్ మెర్సిడైడ్ వాయిల్	సూపర్ ఫైన్	5001/20	45	—	1.44 గజం
భారత్‌ఖండ్ టెక్స్‌టైల్స్, అహ్మదాబాద్.	బ్లీచ్డ్, చీరె	,,	34593	45	5	6.97 పీస్
శ్రీ అర్బుదా మిల్స్ లిమిటెడ్, అహమదాబాద్.	ప్రింటెడ్ మెర్సిడైడ్ లాన్	,,	36127	36	—	1.84 గజం

గమనిక: స్టాంపు చేయబడిన ప్రకారము ఎక్సైజ్‌డ్యూటీ మరియు ఆక్ట్రాయ్, ఎక్కడనయితే వర్తించునో అక్కడ అదనముగావుండి చిల్లర అమ్మకమునకు కలుపబడును.

నోటు:— ఎక్కడనయితే స్టాంప్డు ధరకు దొరకదో లేక స్టాంప్డు ధరకంటె ఎక్కువధర కోరబడునో అట్టి వాటిని వెంటనే టెక్స్‌టైల్ కమీషనర్ (ఎకనమిక్స్ బ్రాంచి, కంప్లెయింట్ సెల్) 3వ ఫ్లోర్, అహమదాబాద్ హౌస్, విఠల్‌రోడ్, బ్లర్డ్ ఎస్టేట్, బొంబాయికి రిపోర్టు చేయవలెను.

"మీరు వస్త్రముల కొనేటప్పుడు ఉపయోగము కొరకు యీప్రకటనను మీవద్ద జాగ్రత్త చేసి వుంచుకోండి ఇతరధరల ప్రకటన తరువాత చేయబడును.

టెక్స్‌టైల్ కమీషనర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బొంబాయి నే యివ్వబడినది.

DA-61/15

కొత్త రికార్డులు సృష్టిస్తున్న 6వ సంయుక్త వారం

భార్యఅనేపదానికి కొత్తఅర్థం కల్పించి స్త్రీ జాతికేపన్నెతెచ్చిన కారణగా కృష్ణకుమారినటన ప్రశంసనీయము.

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి

కమల్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ.

21-4-61 (శుక్ర) మ॥ 12-15 గం॥ విడుదల

శారదా మరియు ఛోటి బహెన్ నిర్మాతలు సమర్పించుచున్న ఉత్తమ కథావస్తువు.

ప్రసాద్ ప్రొడక్షన్స్: ससुराल

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుసేన్, సుభాషిణి, జయశ్రీ గాడ్‌కర్, ధుమల్.

నిర్మాత ప్రసాద్ — దర్శకత్వం టి ప్రకాశరావు. — సంగీతం శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30 — ఆటలు: 3-15, 6-15, 9-30

(Trupix) ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

విజయవంతమైన 5వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: బీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగా, కన్హయ్యలాల్, మిసో ముంతాజ్.

బసంత్ హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా సికింద్రాబాద్ నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-15.

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

Edited [illegible] by K. Narotham Reddy [illegible] Publication Ltd Co[illegible] Printing Press Hyderabad (A. P.)